# క్రైమ్ THE మిర్రర్®

15 ANNIVERSARY

Voice of Anti Corruption

హైదరాబాద్
24-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 22

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# ఐపీఎల్‌లో ఫిక్సింగ్!

## రాజస్థాన్ రాయల్స్ వరుస ఓటములపై డౌట్లు.. గెలిచే మ్యాచ్‌ల్లో చేతులెత్తేస్తున్న ఆర్ఆర్

- రెండు మ్యాచుల్లో 1 పరుగుల తేడాతో ఓటమి
- ఇది కచ్చితంగా మ్యాచ్ ఫిక్సింగే
- ఆర్‌సీఏ కన్వీనర్ బిహానీ సంచలన వ్యాఖ్యలు
- బీసీసీఐ స్పందనపై సర్వత్రా ఉత్కంఠ

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో



ఐపీఎల్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందన్న ప్రచారం కలకలం రేపుతోంది. మ్యాచ్ ఫిక్సింగ్ వార్తలతో క్రికెట్ అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. తాము ఎంతో ఉత్కంఠగా చూస్తున్న మ్యాచులన్నీ ముందే ఫిక్స్ అవుతున్నాయా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అసలు ఐపీఎల్ లో మ్యాచ్ ఫిక్సింగ్ ప్రచారం జరగడానికి కారణం రాజస్థాన్ రాయల్స్ వరుస ఓటములు. గెలవాల్సిన మ్యాచ్ లలో కూడా ఆ జట్టు ఓడిపోతోందని ఫ్యాన్స్ ఆరోపిస్తున్నారు.

- మిగతా 2వ పేజీలో

ప్రస్తుత ఐపీఎల్ - 2025 సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ జట్టు అనుకున్న స్థాయిలో రాణించలేక పోతోంది. ఆ జట్టు ప్రస్తుతం రెండు విజయాలు, ఐదు పరాజయాలతో పాయింట్ల పట్టిక లో ఎనిమిదవ స్థానంలో ఉంది. గెలుపు ముంగిట దాకా వచ్చి ఆర్ఆర్ బోల్తా పడడం అభిమానులను కలవరపెడుతోంది. గత రెండు మ్యాచుల్లో ఇదే జరిగింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచులో చివరి ఓవర్ లో కేవలం తొమ్మిది పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో విఫలమైంది. ఐపీఎల్ లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందన్న ప్రచారం కలకలం రేపుతోంది. మ్యాచ్ ఫిక్సింగ్ వార్తలతో క్రికెట్ అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. తాము ఎంతో ఉత్కంఠగా చూస్తున్న



2లో

# నగరం నడిబొడ్డున అక్రమ మార్బుల్స్ కంపెనీ షెడ్డుల నిర్మాణం..


## గత ఐదు సంవత్సరాల నుండి కేసులు ఐన కంపెనీ యధావిధిగా నడవడం వెనుక రహస్యం ఏంటి..?

క్రైమ్ మిర్రర్ రంగారెడ్డి : హైదరాబాద్ నడిఓడ్డున గత ఐదు సంవత్సరాల నుండి ఎలాంటి పర్మిషన్ లేకుండా నడుస్తుందని మార్బుల్స్ కంపెనీ పై పలు క్రిమినల్ కేసులు అయినప్పటికీ యదేచ్చగా కంపెనీ నడవడంపై

# దౌత్య సంబంధాలకు కత్తెర..

- ఆ దేశ పౌరులకు వీసాలు రద్దు
- సింధూ ఒప్పందం సస్పెన్షన్.. అటారీ సరిహద్దు మూత
- సీసీఎస్ భేటీలో నిర్ణయాలు.. పహల్గాం దాడికి ఖండన..
- మోదీ సారథ్యంలో లోతుగా చర్చ.. ఉగ్రవాదాన్ని పోషిస్తోందంటూ పాకిస్తాన్‌పై ధ్వజం
- దాడికి దీటైన ప్రతీకారం తప్పదని సంకేతాలు

న్యూఢిల్లీ: జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం వద్ద పర్యాటకులపై మంగళవారం ఉగ్ర ముష్కరులు జరిపిన ఆటవిక దాడిని భారత్ అత్యంత తీవ్రంగా పరిగణించింది. దీని వెనక పాకిస్తాన్ హస్తం స్పష్టంగా కనిపిస్తోందంటూ మండిపడింది. సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాదిపై కఠిన చర్యలకు దిగింది. పాకిస్తాన్ పౌరులకు భారత్‌లోకి ప్రవేశాన్ని నిషేధిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. అంతేగాక పాక్‌తో దౌత్య సంబంధాలకు చాలావరకు కత్తెర వేసింది. బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో సమా వేశమైన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ మేరకు ఐదు కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ నదీ జలాల ఒప్పందం సస్పెన్షన్, అటారీ సరిహద్దు మూసివేత, దౌత్య సిబ్బంది తగ్గింపు తదితరాలు వీటిలో ఉన్నాయి. దీంతో పాక్‌తో ఇప్పటికే క్షీణించిన దౌత్య సంబంధాలు



- మిగతా 2వ పేజీలో



# పదేళ్లకుపైగా పార్టీకి సేవ చేసినవారికే చాన్స్

- రాష్ట్ర కార్యవర్గం నుంచి గ్రామ స్థాయి వరకు మార్పులు
- జిల్లాకు ఇద్దరు చొప్పున పరిశీలకులు
- రాష్ట్రస్థాయి పరిశీలకుల సమావేశంలో నిర్ణయం
- సమావేశానికి ఆలస్యంగా వచ్చిన వారిపై వెంటనే వేటు
- గ్రామ, బ్లాక్ స్థాయి పదవుల్లో యువతకు ప్రాధాన్యం

2లో

# జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

## ప్రజలకు ఏ సమస్య వచ్చినా బీఆర్ఎస్ అండగా నిలుస్తోంది
## వరంగల్ గడ్డపై చరిత్ర సృష్టించేలా బీఆర్ఎస్ సభ: కేటీఆర్



వరంగల్, తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్‌లా మారిందని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా బీఆర్ఎసనే ఆశ్రయిస్తున్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. హైడ్రా, లగచర్ల, హెచ్‌యూసీ వంటి అనేక సమస్యలపై బీఆర్ఎస్ ముందుండి పోరాడిందని ఆయన తెలిపారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి వద్ద నిర్వహించబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను బుధవారం ఆయన పరిశీలించి మీడియాతో మాట్లాడారు. 24 ఏళ్లుగా ప్రజలు తమకు ఏ బాధ్యత అప్పగించినా దానిని సమర్ధవంతంగా

- మిగతా 2వ పేజీలో



2లో

# ఐదు లక్షల మందితో 2న ప్రధాని సభ

- అందుకు తగ్గట్లుగా అమరావతిలో పకడ్బందీ ఏర్పాట్లు
- పోలీస్ అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నారాయణ




# ధరణి కష్టాలు తొలగించేందుకే భూభారతి

- ధరణి వల్ల నిజమైన రైతులకు అన్యాయం జరిగింది
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- నూతనకల్‌లో భూభారతి అవగాహన సదస్సు

నూతనకల్: రాష్ట్రంలో వివాద రహిత భూ విధానం తేవాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన




# ఐపీఎల్‌లో ఫిక్సింగ్!



మ్యాచ్ లన్నీ ముందే ఫిక్స్ అవుతున్నాయా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అసలు ఐపీఎల్ లో మ్యాచ్ ఫిక్సింగ్ ప్రచారం జరగడానికి కారణం రాజస్థాన్ రాయల్స్ వరుస ఓటములు. గెలవాల్సిన మ్యాచ్ లలో కూడా ఆ జట్టు ఓడిపోతోందని ఫ్యాన్స్ ఆరోపిస్తున్నారు. ప్రస్తుత ఐపీఎల్ - 2025 సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ జట్టు అనుకున్న స్థాయిలో రాణించలేక పోతోంది. ఆ జట్టు ప్రస్తుతం రెండు విజయాలు, ఐదు పరాజయాలతో పాయింట్ల పట్టిక లో ఎనిమిదవ స్థానంలో ఉంది. గెలుపు ముంగిట దాకా వచ్చి ఆర్ ఆర్ బోల్తా పడడం అభిమానులను కలవరపెడుతోంది. గత రెండు మ్యాచుల్లో ఇదే జరిగింది. ఢిల్లీ క్యాపిటల్స్ ( డీ సీ ) తో జరిగిన మ్యాచ్ లో చివరి ఓవర్ లో కేవలం తొమ్మిది పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో విఫలమైంది. అలాగే లక్నో సూపర్ జెయింట్స్ ( ఎల్ ఎస్ జి ) తో ఏప్రిల్ 19 న జరిగిన మ్యాచ్ లో కూడా మళ్లీ చివరి ఓవర్ లో తొమ్మిది పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో విఫలమయ్యింది ఆర్ ఆర్ టీం. అంతే కాదు ఈ మ్యాచ్ లో అయితే కేవలం రెండు పరుగుల తేడాతో ఓడిపోయింది. ఇలా ఈజీగా గెలవాల్సిన మ్యాచుల్లో ఓడిపోవడంతో ఆర్ ఆర్ జట్టుపై ఫిక్సింగ్ ఆరోపణలు వచ్చాయి. క్రీజులో విధ్వంసకర ఆటగాళ్ళు ధృవ్ జురెల్, హెట్ మైర్ ఉన్నారు. అయినా రాజస్థాన్ రాయల్స్ చివరి ఓవర్ లో ఆరు పరుగులకే పరిమితమై ఓటమిపాలైంది. ఎల్ ఎస్ జి తో జరిగిన మ్యాచ్ లో ఆర్ ఆర్ ప్రదర్శనపై రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ ( ఆర్ సీ ఏ ) అడహాక్ కమిటీ కన్వీనర్ జై దీప్ బిహానీ తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేశారు. చివరి ఓవర్ లో గెలవడానికి కేవలం తొమ్మిది పరుగులు మాత్రమే అవసరమైనప్పుడు ఒక జట్టు ఐపీఎల్ లో ఎలా ఓడిపోతుందని ఆయన ప్రశ్నించారు. చివరి ఓవర్ లో చోటు చేసుకున్న నాటకీయ పరిణామాలను గమనిస్తే మ్యాచ్ ఫిక్సింగ్ అయిందని చిన్న పిల్లవాడికి కూడా అర్థమవుతుందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారంపై వెంటనే విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. 2013 సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ ఆటగాళ్ళు స్పాట్ ఫిక్సింగ్ కు పాల్పడిన విషయాన్ని బిహానీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆర్ ఆర్ సహా యజమాని రాజ్ కుంద్రా బెట్టింగ్ కు పాల్పడడంతో 2016, 2017 సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ పై నిషేధం విధించారన్న విషయాన్ని బిహానీ ఇక్కడ గుర్తుకు చేశాడు. అప్పట్లో రాజస్థాన్ రాయల్స్ తో పాటు చెన్నై సూపర్ కింగ్స్ పై కూడా రెండు సీజన్ ల నిషేధం విధించారు. కాగా బిహానీ ప్రస్తుతం చేసిన ఆరోపణలపై బీసీసీఐ ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

# పదేళ్లకుపైగా పార్టీకి సేవ చేసినవారికే చాన్స్

హైదరాబాద్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) పూర్తి స్థాయిలో ప్రక్షాళన కానుంది. రాష్ట్ర కార్యవర్గం నుంచి జిల్లా, బ్లాక్, మండల, గ్రామ స్థాయిల్లోని అన్ని పార్టీ పదవుల్లో కొత్త వారిని నియమించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఇందుకోసం మూడు దశల్లో సమావేశాలు నిర్వహించి, అభిప్రాయసేకరణ ద్వారా సంస్థాగత నిర్మాణాన్ని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించింది. పార్టీ పదవుల నియామకంలో కొన్ని షరతులను కూడా ఖరారు చేసింది. 65 ఏళ్లు దాటినవారికి బ్లాక్, మండల, గ్రామ స్థాయి అధ్యక్ష పదవులు ఇవ్వరాదని, ఆ పదవుల్లో యువకులను నియమించాలని నిర్ణయించింది. ఈ మేరకు బుధవారం గాంధీభవన్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పార్టీ పరిశీలకుల సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ దిశానిర్దేశం చేశారు. ఇదీ షెడ్యూల్..: ? రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 35 జిల్లా యూనిట్లు ఉన్నాయి. ప్రతి జిల్లాకు ఇద్దరు చొప్పున 70 మందిని పార్టీ పరిశీల కులుగా నియమించారు. వీరు ఈ నెల 25 నుంచి 30వ తేదీవరకు ఆయా జిల్లాల్లో జిల్లాస్థాయి సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుంది.


బ్లాక్, మండల అధ్యక్ష పదవుల కోసం పేర్లను పీసీసీ ఇచ్చిన ఫార్మాట్‌లో సేకరించాలి. జిల్లా అధ్యక్ష పదవుల కోసం 5, బ్లాక్ అధ్యక్షుల కోసం 3, మండల అధ్యక్షుల కోసం 5 పేర్లను ప్రతిపాదించాల్సి ఉంటుంది.

మే 3 నుంచి 10 వరకు మరోమారు సమావేశం నిర్వహించి సంవిధాన్ బచావో సభలను నిర్వహించాలి. మే 4 నుంచి 10 వరకు ఆయా జిల్లాల్లో అసెంబ్లీ/బ్లాక్ స్థాయి నేతల సమావేశం నిర్వహించాలి. బ్లాక్, మండల కమిటీల ఆఫీస్ బేరర్లు, కార్యవర్గం పేర్లను సేకరించాల్సి ఉంటుంది. మే 13 నుంచి 20 వరకు మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి గ్రామ కమిటీల కోసం పేర్లను సేకరించాలి. గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి కూడా ఐదు పేర్లను తీసుకోవాల్సి ఉంటుంది.

మూడు దశల సమావేశాల అనంతరం బ్లాక్, మండల, గ్రామ స్థాయి కమిటీల ప్రతిపాదనలతో కూడిన నివేదికను పీసీసీకి సమర్పించాలి. ఈ కమిటీల్లో ఖచ్చితంగా ఎస్సీలు, ఎస్టీలు, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని, పదేళ్ల కంటే ఎక్కువ కాలం నుంచి పార్టీ కోసం పనిచేస్తున్న వారికి అవకాశం కల్పించాలని మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. ఎవరికి ఏ పదవి ఎందుకు ఇవ్వాలనే అంశాలను కూడా నివేదికలో పేర్కొనాలని ఆమె ఆదేశించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో గుజరాత్ పీసీసీ విధానాన్ని మోడల్‌గా తీసుకోవాల సూచించారు. పరిశీలకుల హోదాలో పార్టీని సంస్థాగతంగా నిర్మాణం చేసే బాధ్యతలు చాలా కీలకమైనవని, ఈ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కోరారు.

# నగరం నడిబొడ్డున అక్రమ మార్బుల్స్ కంపెనీ షెడ్డుల నిర్మాణం..





Date: 10-04-2025

Complaint Letter

To,
Municipal Commissioner,
Pedda Amberpet Muncipality,
Ranga Reddy District,
Telangana State.

I am sincerely inform you that issue of illegal constructions (sheds) survey no. 232, 233, 234, 235 revenue village of Kuntloor, Abdullapurmet Mandal, Rangareddy district .

I am requesting you to according to the municipal act of Telangana Government there is no permission for construction of Sheds in Agriculture Land it is purly Conservation Zone and all the taxes by the name of Late Baddam Venkat Reddy, an extent of Ac 7-00 gts.

According to Government of Telanagana Municipal Rules and Regulation Agriculture Land should not use for Commercial Purpose. Construction is purely illegal.

Kindly provide the full details of the Agriculture Land as Municipal Rules and Regulations. Take necessary action of my complaint.

Thanking You,

Received No 11/4/2025
Clerk
Pedda Amberpet, Municipality

Yours Sincerely
PANDI PENTAIAH
SC cell chairman
Ranga Reddy District

(మొదటి పేజీ తరువాయి)

రంగారెడ్డి జిల్లాలోని చర్చనీయంగా మారింది. అబ్దు ల్లాపూర్ మెట్టు మండలం కుంట్లూరు రెవెన్యూ సర్వేనెంబర్ 232,233,234,235 లో సుమారు పది ఎకరాల భూమి లో గత ఐదు సంవత్సరాల క్రితం ఓ మార్వాడి వ్యాపారి స్థానికంగా ఉన్న పట్టాదారుతో ఒప్పందం గురించుకొన్ని మార్బుల్స్ బండల కంపెనీ కి అగ్రిమెంట్ చేసుకున్నాడు. మున్సిపల్ అధికారులనుసంప్రదించకుండా ఇష్టానుసారంగా షెడ్డులను నిర్మాణం చేసి భారీ ఎత్తున మార్బుల్స్ కంపెనీ ని నడిపిస్తున్నాడు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంది పెంటయ్య బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి మున్సిపల్ కమిషనర్ ని మార్బుల్స్ కంపెనీకి ఎటువంటి పర్మిషన్లు లేవని పలుమార్లు చెప్పిన చెవినా పెట్టడం లేదని ఆయన మున్సిపల్ కమిషనర్ పై ఆగ్రహ వ్యక్తం చేశారు. కోర్టు కేసులు క్రిమినల్ కేసులు అయినప్పటికీ ఆ కంపెనీ ని ఎందుకు సీజ్ చేయడం లేదని ఆయన అన్నారు. భారీ వాహనాలతో మార్బుల్స్ టైల్స్ ని నిత్యం ఆ కంపెనీలోకి వందల సంఖ్యలో లారీలు తీసుక వస్తున్న ఆ కంపెనీపై మున్సిపల్ కమిషనర్ ఎందుకు అంత ప్రేమ చూపిస్తున్నాడని అయన అన్నారు. మున్సిపల్ కమిషనర్ ని పలుమార్లు ఆ కంపెనీపై వివరణ కోరగా ఆ కంపెనీకి ఎటువంటి పర్మిషన్ లేవని పలు కేసులు కంపెనీపై ఉన్నామని సమాధానం ఇచ్చాడు తప్ప చర్యలు మాత్రం తీసుకోవడం లేదన్నాడు. పర్మిషన్ లేకుండా చలామని ఐతున్న మార్బుల్స్ కంపెనీపై తక్షణమే చర్యలు తీసుకొక పోతే హైడ్రా కమిషనర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని హేచ్చరించారు.మరో కథనం లో ఆధారాలతో మీ ముందుకు.

# దౌత్య సంబంధాలకు కత్తెర..

(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం రాత్రి సౌదీ అరేబియా పర్యటనను అర్ధాంతరంగా ముగించుకుని వెనుదిరిగిన ప్రధాని మోదీ బుధవారం తెల్లవారుజామున ఢిల్లీ చేరుకున్నారు. విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రం మిస్రీతో విమానాశ్రయంలోనే సమావేశమై పరిస్థితిని సమీక్షించారు. పలు అంశాలపై వారితో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం సాయంత్రం ఆరింటికి మోదీ సారథ్యంలో సీసీఎస్ అత్యవసరంగా సమావేశమైంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, జైశంకర్, దోవల్, కేంద్ర కేబినెట్ కార్యదర్శి టీవీ సోమనాథన్, రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్‌కుమార్ సింగ్, విక్రం మిస్రీ, ప్రధాని ముఖ్య కార్యదర్శులు పీకే మిశ్రా, శక్తికాంత దాస్, అత్యున్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు. సీసీఎస్ సభ్యురాలైన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అమెరికా పర్యటనలో ఉండటంతో హాజరు కాలేదు. దాడిపై ప్రతిస్పందన ఎలా ఉండాలన్నదే ప్రధాన అజెండాగా భేటీ జరిగింది. దాడి జరిగిన తీరు తదితరాలను అమిత్ షా వివరించారు. 25 మంది భారతీయులు, ఒక నేపాల్ జాతీయుడు మృతి చెందినట్టు చెప్పారు. పహల్గాం దాడిని సీసీఎస్ అత్యంత తీవ్రంగా ఖండించినట్టు విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రం మిస్రీ తెలిపారు. భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపింది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. దాడికి తెగబడ్డ ముష్కరులతో పాటు దాని సూత్రధారులను కూడా కఠినంగా శిక్షించి తీరాలని సీసీఎస్ తీర్మానించింది" అని వెల్లడించారు. ముంబై దాడుల సూత్రధారుల్లో ఒకడైన తహవ్వుర్ రాణా మాదిరిగానే వారిని కూడా చట్టం ముందు నిలబెట్టడం ప్రకటించారు. "జమ్మూ కశ్మీర్‌లో విజయవంతంగా అసెంబ్లీ ఎన్నికలు జరిగి, ఆ ప్రాంతమంతా ఆర్థికాభివృద్ధితో కళకళలాడుతున్న వేళ పక్కా ప్రణాళిక ప్రకారం జరిగిన కుట్రపూరిత దాడి ఇది. దాని వెనక దాగున్న సీమాంతర లింకులపై సీసీఎస్ లోతుగా చర్చించింది. ప్రపంచ దేశాలన్నీ దాన్ని అత్యంత తీవ్ర పదజాలంతో ఖండించిన తీరును ప్రశంసించింది. ఉగ్రవాదంపై రాజీలేని పోరులో భారత్‌కు ఆ దేశాల మద్దతుకు ఇది ప్రతీక అని పేర్కొంది. పాక్‌పై తీసుకున్న చర్యల జాబితాను చదివి వినిపించారు. %-% సార్క్ వీసా మినహాయింపు పథకం (ఎస్‌వీఈఎస్) కింద పాక్ జాతీయులకు భారత వీసాల జారీ నిలిపివేత. ఇప్పటికే జారీ చేసిన వీసాల రద్దు. వాటిపై ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్తానీలు 48 గంటల్లో దేశం వీడాలని ఆదేశం.

# ధరణి కష్టాలు తొలగించేందుకే భూభారతి

(మొదటిపేజీ తరువాయి)

తరువాత దొర పాలనలో రెవెన్యూ చట్టాలను తనకు అనుకూలంగా మార్చుకోవడానికి ధరణి పోర్టల్‌ను తెచ్చారని ఆరోపించారు. ధరణి వల్ల నిజమైన రైతులకు అన్యాయం జరిగిందని తెలిపారు. ఎంతో మంది తమ భూములు పట్టా కాకపోవడంతో ఇబ్బందులు పడి కోర్టుల చుట్టూ తిరిగారని చెప్పారు. ధరణి కష్టాలను తొలగించేందుకే సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో 18 రాష్ట్రాల్లోని రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి భూ భారతి చట్టాన్ని తెచ్చామని వివరించారు. ధరణిలో తప్పిదాలు జరిగితే రెవెన్యూ అధికారులు వాటిని సరిచేయడానికి కూడా అధికారం లేకుండా గత పాలకులు చట్టాలు చేశారని పొంగులేటి ఆరోపించారు. అన్నం పెట్టే రైతన్నకు లాభం చేయడమే భూ భారతి ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ధరణిలో పెండింగ్‌లో ఉన్న 2.46 లక్షల దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించినట్లు తెలిపారు. కొత్తగా 3.50 లక్షల దరఖాస్తులు వచ్చాయని, వాటిని ఉన్నతాధికారులు పరిశీలించి పరిష్కరించేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు. కొత్తగా ఇచ్చే పాసు పుస్తకాల్లో సర్వే మ్యాప్ వివరాలు ఉంటాయని తెలిపారు. మండల స్థాయిలో ఏర్పడే సమస్యలను తహసీల్దార్, ఆర్డీఓ, డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షణలో పరిష్కరించుకోవచ్చని సూచించారు. ధరణి పోర్టల్‌లో నిషేధిత భూముల జాబితాలో చేర్చిన ప్రైవేట్ పట్టా భూములను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భూ భారతి చట్టం ద్వారా ప్రభుత్వమే ఉచిత దరఖాస్తు ఫారాలను అందించి రైతుల పక్షపాతిగా నిలుస్తోందని తెలిపారు.

# జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

(మొదటిపేజీ తరువాయి)

నిర్వర్తిస్తున్నామని ఆయన అన్నారు. తెలంగాణ కోసం 14 ఏళ్లు ఉద్యమ పార్టీగా, పదేళ్లు అధికార పార్టీగా బీఆర్ఎస్ పనిచేసిందని, ప్రస్తుతం 16 నెలలుగా ప్రతిపక్ష పార్టీగా పని చేస్తోందని చెప్పారు. ఈ నెల 27న వరంగల్ గడ్డపై రజతోత్సవ సభ చరిత్ర సృష్టిస్తుందని కేటీఆర్ తెలిపారు. అందుకోసం భారీగా జనసమీకరణ చేస్తున్నామని తెలిపారు. 1,250 ఎకరాల్లో సభను ఏర్పాటు చేస్తున్నామని, 40వేల వాహనాలు వచ్చినా పార్కింగ్‌కు ఇబ్బంది ఉండదన్నారు. వందకు పైగా వైద్య బృందాలు, 15 అంబులెన్సులు, వందల సంఖ్యలో తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కొందరు కార్యకర్తలు, రైతులు సూర్యాపేట, వర్ధన్నపేట నుంచి ఎడ్లబండ్లపై జాతరకు వచ్చినట్లుగా తరలి వస్తున్నారని తెలిపారు. సభకోసం రెండువేల మందిని పార్టీ వలంటీర్లుగా నియమించామని చెప్పారు.

# ఐదు లక్షల మందితో 2న ప్రధాని సభ

గుంటూరు: రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభం సందర్భంగా వచ్చే నెల 2న జరిగే ప్రధాని నరేంద్ర మోదీ సభకు 5 లక్షల మంది హాజరుకానున్నారని రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. అమరావతిలో జరిగే ఆ సభకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రధాని రోడ్ షో, సభ ఏర్పాట్లను మంత్రి బుధవారం పరిశీలించారు. గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ సతీష్ కుమార్‌తో కలిసి రెండుగంటలపాటు రాజధానిలోని పలు ప్రాంతాల్లో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ప్రధాని పాల్గొనే సభా ప్రాంగణానికి చేరుకునేందుకు అవసరమైన రోడ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మే 2న మధ్యాహ్నం 3 గంటలకు ప్రధాని మోదీ గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారని తెలిపారు.




## రేపు కూడా భగభగలే..! ఆ జిల్లాలకు రెడ్ అలర్ట్



హైదరాబాద్: తెలంగాణలో నేడు, రేపు భారీ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలకు రెడ్అలర్ట్ ప్రకటించింది. రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా టెంపరేచర్స్ నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది.రెడ్ అలర్ట్ జారీ చేసిన తొమ్మిది జిల్లాలు మినహా మిగిలిన జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాత్రి కనిష్ఠ ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వడగాల్పుల ప్రభావం ఉందని.. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కామారెడ్డి, మెదక్ మహబూబ్‌నగర్ జిల్లాలకు వడ గాల్పుల హెచ్చరికలను వాతావరణ శాఖ జారీ చేసింది.



## భార్య, అత్తపై అల్లుడి దాడి

మియాపూర్(హైదరాబాద్): భార్యా భర్తల మధ్య ఏర్పడిన వివాదం దాడికి దారి తీసింది. భార్యపై భర్త కత్తితో దాడి చేయగా..అడ్డుగా వచ్చిన అత్తను సైతం కత్తితో పొడవడంతో తీవ్రంగా గాయపడింది. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఘటన వివరాలు..సీఐ క్రాంతి కుమార్ తెలిపిన ప్రకారం..కాకినాడకు చెందిన బండారులంక మహేష్ మియాపూర్ జనప్రియనగర్ రోడ్డు నెం.5 శ్రీ వెంకట నిలయంలో భార్య శ్రీదేవి, రెండేళ్ల కుమార్తెతో కలిసి ఉంటూ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గత కొంతకాలంగా మహేష్ తన సంపాదనను ఇంటి ఖర్చులకు ఇవ్వకుండా..మద్యం తాగేందుకు ఖర్చుచేస్తున్నాడు. ఈ విషయంలో భార్య శ్రీదేవితో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం శ్రీదేవి చందానగర్ హుడాకాలనీలో ఉంటున్న తల్లి మంగ ఇంటికి వెళ్లింది. సోమవారం మధ్యాహ్నం శ్రీదేవికి ఫోన్‌చేసి ఇంటికి తిరిగి రమ్మని మహేష్ కోరగా..ఆమె మధ్యాహ్నం ఒంటి గంటకు కుమార్తెతో కలిసి వచ్చింది. అదేరోజు సాయంత్రం మహేష్ తన సోదరుడు సాయికుమార్ పుట్టిన రోజు ఉందని, జనప్రియ కాలనీలో ఉంటున్న తమ తల్లిదండ్రుల ఇంటికి వెళ్దామని చెప్పాడు. దీనికి శ్రీదేవి నిరాకరించడంతో ఆమెను తీవ్రంగా కొట్టాడు. ఈ విషయాన్ని శ్రీదేవి తల్లి మంగకు ఫోన్ చేసి చెప్పగా ఆమెకూడా ఇక్కడికి వచ్చింది.దాడిని ప్రశ్నించడంతో ఆవేశానికి లోనైన మహేష్ వంటగదిలోకి వెళ్లి కూరగాయలు కోసే కత్తి తీసుకుని వచ్చి మొదట శ్రీదేవిపై దాడి చేశాడు. వారించేందుకు వెళ్లిన అత్త మంగను విచక్షణారహితంగా కత్తితో పొడవడంతో ఆమె తీవ్రంగా గాయప డగా..స్థానికులు గమనించి ఇద్దర్నీ సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై శ్రీదేవి భర్త మహేష్‌పై మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నిందితుడు మహేష్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

## కాశ్మీర్ దాడి ఇంటిలిజెన్స్ వైఫల్యం

### ఎఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** జమ్మూకాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిని ఎఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఖండించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఇంటెలిజెన్స్ వైఫల్యం వల్లే ఈ దాడి జరిగింది. ఈ దాడికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఈ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి' ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పహల్గామ్‌లో నిన్న జరిగిన ఉగ్రదాడిలో అమాయక ప్రజలు చనిపోయారు. వారిని విచక్షణారహితంగా చంపారు. చంపేముందు ఉగ్రవాదులు వారి మతం గురించి అడిగారు. ఈ దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రభుత్వం ఉగ్రవాదులను శిక్షిస్తుందని ఆశిస్తున్నాము. ఉగ్రవాదుల చేతిలో మరణించిన వారి కుటు-ంబాలకు మేము అండగా నిలుస్తాము. గాయపడిన వారు వీలైనంత త్వరగా కోలుకోవాలని కోరుకుటు-న్నాము అని ఒవైసీ అన్నారు.

# జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

**బాధితులకు అండగా గులాబీ జెండా**

**రజతోత్సవ వేడుక ఏర్పాట్లను పరిశీలించిన కెటిఆర్**

**కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు నివాళి**



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి.. బోధించు, సమీకరించు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు పోసుకుంటున్న సంస్థ టీఆర్ఎస్ అని తెలిపారు.హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని చెప్పారు. రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు. జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు- చేశామని చెప్పారు. 30-40 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు-, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె... ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీ-ర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడుదామని అన్నారు.11 ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు.

## అకాల వర్షాలతో రైతులపై దెబ్బ

### భారీగా నష్టపోయిన రైతులు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఇటీవలి అకాల వర్షాలు, వడగళ్లు బీభత్సం సృష్టించాయి. ఈవర్షాలు మరోసారి రైతులను నట్టేట ముంచాయి. చేతికొచ్చిన పంటను నేలపాలు చేశాయి. వడగండ్లు, ఈదురుగాలులతో కురిసిన వానలు తీరని నష్టాన్ని మిగిల్చాయి. కోతకొచ్చిన మక్క, వరి చేన్లు నేలకొరిగి పోగా.. కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసుకున్న వడ్లు తడిసిపోయాయి. వాన నీటిలో కొట్టుకు పోయాయి. పక్వానికొచ్చిన మామిడి కాయలన్నీ రాలిపోయాయి. చేతికొచ్చిన పంట నీటిపాలు కావడంతో అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట్ జిల్లాలో రైతులు భారీగా నష్టపోయారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట అకాల వర్షాలకు ఆగమవుతుండడంతో లబోదిబోమని మొత్తుకుంటున్నారు రైతులు. ఇకపోతే పలుచోట్ల సకాలంలో నీరు అందక పంటలు ఎండిపోయాయి. ఈ సంవత్సరం అకాల వర్షాలకు తోడు నీటి సమస్య కూడా తోడయ్యింది. అకాల వర్షాలతో పంటలు దెబ్బతినడంతో అధికారులు, నేతు జిల్లాల్లో స్వయంగా పరిశీలించారు. త్వరలోనే పంట నష్టాలన్ని లెక్కకట్టి పరిహారం అందచేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. అకాల వర్షాలతో ఎన్నడూ లేని విదంగా పూర్తి పంట నష్టపోయిన ప్రాంతాల్లో బిఆర్ఎస్ నేతలు ఆయా ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పరిస్థితులను పరిశీలించారు. రైతులలో భరోసా నింపారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం తమను ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. పలు జిల్లాల్లో వాణిజ్య పంటలు నేలకొరిగాయి.



## సన్న ధాన్యానికి డిమాండ్

### సేకరణకు భారీగా ఏర్పాట్లు

**నిజామాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఈసారి దేశీయంగా ధాన్యానికి మంచి డిమాండ్ ఉందని భావిస్తున్నారు. దీనికితోడు జిల్లాలో సాగు విస్తీర్ణం కూడా పెరిగింది. ప్రధానంగా సన్న ధాన్యానికి డిమాండ్ ఏటేటా పెరుగుతోంది. దీనికోసం వ్యాపారులుకూడా కొనుగోలుకు సిద్దంగా ఉన్నారు. మరోవైపు ధాన్యం సేకరణకు ఇప్పటినుంచే పక్కాగా కార్యాచరణ చేస్తున్నారు. గత యేడాదితో పోలిస్తే జిల్లాలో ఈసారి పెద్దఎత్తున దిగుబడులు వస్తాయన్నారు. సాధారణ సాగుకు మించి వరిసాగును రైతులు చేశారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటికే ఆయా శాఖల అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు స్పష్టమైన ఆదేశాలు వెళ్ళాయి. రైతులు నష్టపోకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పూర్తిస్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గతంలోనే సిఎం రేవంత్ ఆదేశాలు ఇచ్చారు. ఇటీవల మంత్రి ఉత్తమ్ కూడా కలెక్టర్లు ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు జిల్లాలో ధాన్యం సేకరణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు వరికోతలు మొదలుపెట్టడంతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేం దుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో సన్న రకం, దొడ్డురకం ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయనున్నారు. సాగుచేసిన సన్న రకం ధాన్యాన్ని రైతులు ఎక్కువగా ప్రైవేట్‌కే అమ్ముకు నేందుకు మొగ్గు చూపుతుండగా దొడ్డురకం ధాన్యాన్ని మాత్రం కొనుగోలు కేంద్రాల్లో కొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. బోధన్ డివిజన్‌తో పాటు ఆర్మూర్ డివిజన్‌లోని కొన్ని మండలాల్లో సన్నరకాలను రైతులు బయటనే అమ్మే అవకాశం ఉంది. ధాన్యం తరలింపుకోసం జిల్లా వ్యాప్తంగా వాహనాలను అందుబాటులో ఉంచేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసారి కూడా ధాన్యం దిగుబడులు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. మరోవైపు జిల్లాలో పసుపుకు డిమాండ్ పెరిగింది. ధరలు కూడా పెరగడంతో పసుపు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## జానారెడ్డి ఎపిసోడ్..

## కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రియాక్షన్

హైదరాబాద్: గాంధీ భవన్‌లో ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌తో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఇవాళ భేటీ అయ్యారు. వారం క్రితం జానారెడ్డిపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తనకు మంత్రి పదవి రాకుండా మాజీ మంత్రి జానారెడ్డి ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నాడంటూ తీవ్ర వ్యాఖ్యలే చేశారాయన.అయితే, జానారెడ్డి ఎపిసోడ్‌పై రాజగోపాల్‌రెడ్డి.. బుధవారం స్పందించారు. "జానారెడ్డి అంటే నాకు గౌరవం. ఆయన మా పార్టీ సీనియర్ నేత. జానారెడ్డి రాసిన లెటర్‌పై ఒక సభలో మాట్లాడాను. మంత్రి పదవి పార్టీ తీసుకోవాల్సిన నిర్ణయం" అంటూ రాజగోపాల్‌రెడ్డి చెప్పుకొచ్చారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్‌రెడ్డి గట్టి హెచ్చరికలే చేశారు. పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారు. సీఎల్పీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదవులు ఎవరికి ఇవ్వాలనేది అధిష్టానం చూసుకుంటుంది. ..మంత్రి పదవి కోరే వాళ్లు మాట్లాడితే వారికే నష్టం. ఇష్టం



వచ్చినట్లు మాట్లాడొద్దు. అలా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారు" అంటూ రేవంత్ తేల్చి చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదన్నారు.

## బట్టతలపై జుట్టు అనగానే.. ఉప్పల్‌లో క్యూ కట్టిన జనం.. షాకిచ్చిన పోలీసులు

హైదరాబాద్: ఉప్పల్‌లో బట్టతల మందు కోసం బాధితులు క్యూ కట్టారు. ఉప్పల్ బాగాయత్‌లో ఏర్పాటు చేసిన శిబిరం.. వేలాది మంది బట్టతల బాధితులతో నిండిపోయింది. వెయ్యి రూపాయలు పెట్టి బట్టతలకు బాధితులు మందు తీసుకుంటున్నారు. 300 ఎంట్రీ ఫీజు.. 700 ఆయిల్ కాస్ట్ అంటూ హరీశ్ అనే వ్యక్తి భారీగా డబ్బులు వసూళ్లు చేస్తున్నాడు. ఢిల్లీ నుంచి ఫ్రాంచైజ్ తీసుకొని బట్టతలకు ఆయిల్ ఇస్తామంటూ మోసానికి పాల్పడుతున్న హరీష్, వినోద్, రాజశేఖర్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.గతంలో కూడా బట్టతలపై వెంట్రుకలు మొలిపిస్తానని ఓ యువకుడు పాతబస్తీలో హల్‌చల్ చేసిన సంగతి తెలిసిందే. ఢిల్లీకి చెందిన వకీల్ గత కొంత కాలంగా పాతబస్తీ రామనాస్పుర రోడ్డులో కింగ్ పేరుతో కటింగ్ షాపును నిర్వహిస్తున్నాడు. నెల రోజుల నుంచి బట్టతలపై జుట్టు మొలిపిస్తానంటూ ప్రచారం చేయడంతో పెద్ద ఎత్తున యువకులు క్యూలో నిలబడి మందు పెట్టించుకున్నారు. ఈ వార్త సోషల్ మీడియాలో కూడా వైరల్‌గా మారింది. వకీల్ మొదట బట్టతల గుండు కొట్టి రూ.100 తీసుకొని తర్వాత జుట్టు మొలిపించేందుకు కెమికల్‌ను బట్టతలపై రాసేవాడు. ఉన్న కాస్త జుట్టు కూడా పోయిందంటూ ఆందోళనకు గురయ్యారు.

## ఎడిటోరియల్



# అరుదైన వ్యక్తిత్వం పోప్ ఫ్రాన్సిస్ సొంతం

### ప్రపంచ శాంతి కోసం తపించిన మానవతావాది

మానవతావాదిగా పోప్ ఫ్రాన్సిస్‌ది సమకాలీన ప్రపంచంపై చెరగని ముద్ర వేశారు. వాటికన్ సిటీలో ఉండే మతపెద్దలు ఎప్పుడూ ప్రపంచశాంతిని కోరుకునే వారే. మత ఛాందసం ఎక్కడా వారు తమ ఛాయలకు రానీయరు. తాము ఫలానా మతానికి పెద్దలమైనా..సర్వమానవాళిని కోరుకునే వారుగానే నిలిచారు. ఈ క్రమంలో మరో అడుగు ముందుకు వేసి ప్రపంచ శాంతితో పాటు, ప్రజల పక్షాన నిలిచిన పోప్‌గా ఫ్రాన్సిస్ పేరు గడించారు. కేవలం మాటలకే కాకుండా ప్రపంచ శాంతి కోసం తనవంతుగా ప్రయత్నం చేశారు. అందుకే పోప్ ఫ్రాన్సిస్ విలక్షణ వ్యక్తిత్వాన్ని ప్రశంసిస్తూ విశ్వవ్యాప్తంగా సంతాప సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవలే మరణించిన పోప్ ఫ్రాన్సిస్ అత్యంత సామాన్య జీవితం నుంచి వచ్చి పోప్ స్థాయికి ఎదిగారు. అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్ వలస వచ్చిన ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన జార్జ్ మారియో బెర్గోగ్లియో నైట్‌క్లబ్ బౌన్సర్‌గా జీవితాన్ని ప్రారంభించారు. సొసైటీ ఆఫ్ జీసస్‌లో చేరి కాథలిక్ ప్రీస్ట్ నుంచి అత్యున్నత పోప్ పదవిని చేపట్టడానికి పేదల పట్ల కరుణ, దయ, వినమ్రతే ప్రధాన కారణం. అర్జెంటీనా నుంచి తొలుత బాధ్యతలు చేపట్టిన వ్యక్తిగా చరిత్రకెక్కిన ఆయన తన

పేరును పేదల కోసం పాటుపడిన సెయింట్ ఫ్రాన్సిస్‌లోని ఫ్రాన్సిస్‌గా మార్చుకోవడం మానవత్వానికే తన ప్రాధాన్యత అని చాటిచెప్పారు. విలాసవంతమైన రాజభవనాల్లో, అడుగడుగునా హంగు ఆర్భాటాలతో జీవించే మత పెద్దలందరికీ ఫ్రాన్సిస్ భిన్నం. జీవితాంతం నిరాడంబరతను చాటిచెప్పడమే గాకుండా ఆచరించి చూపాడు. వృద్ధులు, ఖైదీల కాళ్లు కడిగి ముద్దుపెట్టుకోవడం అణగారిన వర్గాలకు సన్నిహితంగా, అండగా ఉండాలనే తపనను గుర్తు చేస్తుంది. వాటికన్‌లో తన తొలి ఈస్టర్‌కు ముందుగా ఇటలీ ద్వీపకల్పమైన లాంపెడుసాను ఎంపిక చేసుకోవడమే కాదు... 88వ ఏట... తీవ్ర అస్వస్థతతో ఉన్నా, తన మరణానికి ముందురోజున ఈస్టర్ నాడూ సామాన్యులను కలుసుకోవడం ఆయన విశిష్టత. యూరప్ చేరుకునేందుకు వేలాదిమంది శరణార్థులు ప్రవేశించే లాంపెడుసాను ఎంచుకోవడం ప్రపంచీకరణ పేదల పట్ల చూపే ఉదాశీనతకు నిరసన. ప్రమాదకరంగా సముద్ర ప్రయాణాలు చేస్తూ మరణిస్తుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ మార్పుల వల్ల పేద దేశాలకు జరుగుతున్న అన్యాయానికి ధనిక దేశాలదే బాధ్యత అని కుండబద్దలు కొట్టి పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి అమెరికా బయటకు రావడాన్ని నిరసించిన తీరు ఆయనలోని మానవతావాదిని గుర్తు చేస్తుంది. అమెరికన్ కాంగ్రెస్‌లో ప్రసంగించిన తొలి పోప్ కూడా ఫ్రాన్సిసే. భూమిని, ప్రకృతిని, వాతావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రపంచంలోని అత్యంత ధనిక దేశానిదేనని నిస్సంకోచంగా చెప్పారు. మెక్సికోకు వ్యతిరేకంగా సరిహద్దు గోడను ట్రంప్ తన తొలి విడత పదవీ కాలంలో నిర్మించడం క్రైస్తవ విరుద్ధమైన చర్య అంటూ ఖండించారు. ఇటీవల శరణార్థులను అమానవీయంగా సంకెళ్లు వేసి తరలించడంపైనా గళమెత్తారు. ప్రపంచ దేశాల మధ్య సయోధ్య, ప్రేమ, సత్సంబంధాల పెంపులోనూ ఆయన ముద్ర ఉంది. అమెరికా, క్యూబాల మధ్య చారిత్రక సయోధ్యకు, కొలంబియాలో శాంతికి తన వంతు ప్రయత్నాలు చేశారు. మత బోధకులు పిల్లల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడటంపై సమాజానికి క్షమాపణ చెబుతూనే... వారి పట్ల, అవినీతికి పాల్పడిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం ఆయన ప్రత్యేకత. మరణ శిక్షను, పచ్చి మితవాద భావజాలాన్ని నిరసించారు. యుద్ధాలను మానవతకు ఓటమిగా నిర్వచించడంతోపాటు–మూడో ప్రపంచయుద్ధం తప్పదంటూ హెచ్చరించారు. యుద్ధాలు, అరాచకాల వల్ల కాందిశీకులుగా మారిన వారికి కాథలిక్ సంస్థల ద్వారా సహాయాన్ని అందించే పక్రియను చేపట్టారు. ఇజ్రాయిల్, పాలస్తీనా, ఉక్రెయిన్ తదితర దేశాల అత్యున్నత స్థాయి బృందాలతో మాట్లాడి, యుద్ధాలను ఆపివేయాలంటూ శాంతి సందేశాన్నిచ్చారు. రోమన్ కాథలిక్‌లలో ఉన్నత స్థానాల్లో పురుషులకే స్థానం కల్పించే సాంప్రదాయానికి స్వస్తి పలికి, అనేక మంది మహిళలకు ఉన్నత స్థానాలిచ్చారు. పోప్‌గా లభించే అధికారాన్ని అనుభవించడం కన్నా, సామాన్య ప్రజల కష్టసుఖాలు తనవిగా భావించి, సమాజానికి మేలు చేయాలని భావించిన ఆయన కాథలిక్ సమాజానికే కాదు, మత పెద్దలందరికీ ఆదర్శనీయంగా నిలిచారు. తన 88వ ఏట మరణించినా, ఆయన ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉండిపోతారు.



# నాటి పాలకుల పాపమే నేటి కాశ్మీర్ హింస !

దేశ విభజన తెచ్చి పెట్టిన చిచ్చు ఇంకా రావణ కాష్టంలా కాలుతూనే ఉంది. మత ప్రాతిపదికన దేశాన్ని ముక్కలు చేసిన కాంగ్రెస్ పెద్దలు ఇప్పుడు సమాధానం చెప్పడం లేదు. ఆనాడు దేశాన్ని విభజించకుండా మహాత్ముడు కూడా అడ్డుకోలేక పోయాడు. కేవలం నెహ్రూకు ప్రధాని పదవి కావాలన్న పట్టుదలతో దేశం ముక్కలైనా ఫర్వాలేదన్న రీతిలో ఆనాడు వ్యవహరించారు. దాని ఫలితాలను నేటికీ అనుభవిస్తున్నారు. సరిగ్గా దేశ విభజన జరగక పోడం, కాశ్మీర్ విషయంలో నాన్చివేత ధోరణి, 370 అధికరణ, యుద్ధాల్లో ఓడిన పాక్‌ను దయతలచి వదిలి పెట్టడం లాంటివన్నీ ఇవాళ మనకు గుదిబండగా మారాయి. ఆనాడే పటిష్టమైన విధానాలు అవలంబించి, ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకుని, పక్కాగా విభజన ఒప్పందాలు చేసుకుని ఉంటే ఇవాళ పాక్ తీవ్రవాదం నుంచి ముప్పును ఎదుర్కొని ఉండేవారం కాదు. ఆనాటి పాలకులు దూరదృష్టి లోపం కారణంగా దేశం ఇవాళ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. ఇకపోతే కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దయితే స్వాగతించాల్సిన కాంగ్రెస్ ఇతర పార్టీలు, ఎంఐఎం వంటి మతఛాందస పార్టీలు సంకుచిత రాజకీయాలు ప్రదర్శించాయి. ఇప్పటికీ ప్రదర్శిస్తున్నాయి. లక్షలాది మంది కాశ్మీరీ పండిట్లను ఊచకోత కోసినా, మతమార్పిళ్లు చేసినా పట్టించుకోని కాంగ్రెస్ తదితర పార్టీలు ఆర్టికల్ 370 గురించి చేసిన ప్రకటనలు ఉగ్రవాదులకు ఊతం ఇస్తున్నాయి. ఈ విషయంలో ఉగ్రవాదులకు అండ దక్కుతుందంటే అది మన పార్టీలు అవలంబిస్తున్న రాజకీయ వైఖరి అని చెప్పక తప్పదు. తాజాగా కాశ్మీర్‌లో నరమేధం అన్నది కేవలం... ఉగ్రదాడిగా చూడరాదు. పనిగట్టుకుని హిందువులే లక్ష్యంగా చేసిన దాడి. ఇది ముస్లిం ఉగ్రవాదుల పనే అయినా...ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం దీనిని ఖండించాలి. ఇలాంటి మతఛాందసాన్ని ఒప్పుకోబోమని ఉగ్రవాదులకు సందేశం ఇవ్వాలి. అలా చేయకుంటే వారి నిజాయితీ లేనివారుగా గుర్తించాలి. ముందుగా మనదేశంలో ఉన్న ముస్లిం పార్టీలు, ఎంఐఎం లాంటి పార్టీలు ఇందుకు బహిరంగా ప్రకటనలు చేసి ఉగ్రవాదుల దుశ్చర్యలను నిలదీయాలి. నిరసించాలి. పాలకపక్షంగా ఉన్న ఫరూక్ అబ్దుల్లా పార్టీ, మెహబూబా ముఫ్తీ పార్టీలు కూడా అసవరమైన నిరసన ప్రదర్శనలు చేయాలి. పాక్ తీరును ఎండగట్టాలి. కానీ పాక్ పాటపాడే వీరు అలా చేస్తారని అనుకోవడం భ్రమే అవుతుంది. కశ్మీర్ భూమిపై మరోసారి భారతీయుల ముఖ్యంగా హిందువలను లక్ష్యంగా చేసుకుని చేసిన దాడిని ఏ మాత్రం క్షమించరాని నేరంగా చూడాలి. కాశ్మీర్‌లోనే కాదు..దేశంలో ఉగ్రవాదుల చర్యలను ఉపేక్షించరాదు. శాంతి వచనాలు పలకుతూ పోతే వారికి బుద్ది రాదు. సెలవుల్లో ఆహ్లాదంగా గడుపుదామని పహల్గామ్ సందర్శించ డానికి వెళ్లిన పర్యాటకులు లక్ష్యంగా ముష్కర మూక జరిపిన దాడిని ఒక్క ఖండనతో వదిలిపెట్టరాదు. కొత్తగా పెళ్లయిన జంటలు ఆనందంగా కాలక్షేపం చేద్దామని వెళితే భర్త కాటికి చేరగా భార్య గూడు చెదరి కన్నీరు మున్నీరయ్యింది. ఇప్పటివరకు కాశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన అతిపెద్ద ఉగ్రవాద దాడిగా దీనిని పరిగణిస్తున్నారు. ఇందులో 28 మంది మరణించిన తీరు ఉగ్రవాదుల రాక్షస కాండకు నిదర్శనంగా చూడాలి. కాందహార్ విమానం హైజాక్ చేసినప్పుడు కూడా ఇలాగే ఉగ్రమూకలు ఎందరినో పొట్టన పెట్టుకున్నారు. పాకిస్థాన్ కేంద్రంగా ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్న 'లష్కరే తయ్యిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ దాడికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని స్పష్టమయ్యింది. కాల్పుల అనంతరం సమీప అడవుల్లోకి పారిపోవడంతో భద్రతా సిబ్బంది వారికోసం గాలిస్తున్నారు. అయితే.. ఇప్పుడు ఈ దాడి వెనక పాకిస్థాన్ హస్తం ఉందన్నదానికి అనుమానాలు అక్కర్లేదు. మనదేశంలో ఏ దాడి జరిగినా దాని మూలాలు అక్కడే ఉంటున్నాయి. ఇటీవల

దాయాది దేశంపాక్ ఆర్మీచీఫ్ అసిమ్ మునీర్ మళ్లీ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. అది తమ జీవనాడి అని, దానిని మర్చిపోలేమని వ్యాఖ్యానించారు. విదేశాల్లో నివసిస్తోన్న పాకిస్థానీయులంతా దేశ రాయబారులు. మీరు ఉన్నతమైన భావజాలం, సంస్కృతికి చెందినవారనే విషయాన్ని మర్చిపోకూడదు. మీరు మీ పిల్లలకు పాక్ స్టోరీ చెప్పాలి. హిందువులతో పోలిస్తే మనం భిన్నమని మన పూర్వీకులు భావించారు. మన సంస్కృతి, ఆచార సంప్రదాయాలు, ఆశయాలు భిన్నం. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది వేసింది. ఈ దేశం ఏర్పాటు–కోసం మన పూర్వీకులు ఎంతో పోరాడారు. ఈ స్టోరీని తర్వాత తరాలకు చెప్పడం మర్చిపోవద్దు. అప్పుడే వారికి పాకిస్థాన్‌తో ఉన్న బంధం దృఢంగా ఉంటుందంటూ చేసిన వ్యాఖ్యలు ఏ రకంగా ఉగ్రవాదాన్ని ప్రేరేపించేదిగా ఉంది. నిజానికి భారత్‌లో వీరంతా ఎక్కడి వారు...ఎందుకు హిందువులతో పోరాడారు అన్న చరిత్ర కూడా చెప్పివుంటే బాగుండేది. ఓ రకంగా భారత్‌లో ఉగ్రదాడికి ఆర్మీ చీఫ్ మునీర్ వ్యాఖ్యలు ఊపిరి పోశాయని చెప్పాలి. అలాగే కశ్మీర్ గురించి మాట్లాడుతూ.. ఈ విషయంలో మా వైఖరి స్పష్టం. కశ్మీర్ సోదరులను మేం అలా వదిలేయం అంటూ బీరాలు పలికారు. నిజానికి కాశ్మీర్ చరిత్ర,భారతదేశ చరిత్ర తెలియని మూర్ఖుడుగా అతడిని గుర్తించాలి. మొత్తంగా పాక్ ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలు చేసిన వారంలోపే దాడి జరిగిందన్నది గుర్తించాలి. దీంతో పాకిస్థాన్ సైన్యం, పాక్ ప్రభుత్వంపై కూడా అనుమానాలు బలపడుతున్నాయి. ఈ దాడికి పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాదులను నిందిస్తూ భారతదేశం వైపు నుంచి ఇప్పటివరకు ఎటువంటి అధికారిక వ్యాఖ్య వెలువడ నప్పటికీ.. పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ముందుగానే స్పందించడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి వరకు భారత ప్రభుత్వం లేదా భారత సైన్యం ఈ దాడిపై ఎలాంటి ప్రకటన చేయలేదు. కానీ.. ఈ ఉగ్రదాడితో పాకిస్థాన్ కు ఎటువంటి సంబంధం లేదు. ఇదంతా ఆదేశంలో పుట్టిందే. భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆ దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉద్యమాలు, విప్లవాలు జరుగుతున్నాయి. ఒకటి కాదు, రెండు కాదు.. డజన్ల కొద్దీ ఉద్యమాలు జరుగుతున్నాయి. నాగాలాండ్ నుంచి కాశ్మీర్ వరకు, దక్షిణాన ఛత్తీస్‌గఢ్, మణిపూర్ లాంటి ప్రదేశాలన్నింటిలోనూ భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ వరుస ఘటనలు చూస్తుంటే పాకిస్థాన్‌పైనే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా ఈ నరమేధంతో మనం మరింత అప్రమత్తం కావాలి. ఉగ్రవాదుల ఏరివేతలో మరితం కఠినంగా ఉండాలి. బుజ్జగింపు రాజకీయాలు చేసే పార్టీలను ప్రజలు నిలదీయాలి. కాశ్మీర్ 370 ఆర్టికల్ గురించి మాట్లాడే కాంగ్రెస్, ఎంఐఎం , అబ్దుల్లా పార్టీలను ఎండగట్టాలి. ప్రజలు ఒక్కటిగా నిలబడి బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వాలి.

(ఆధ్యాత్మిక చింతన)

## భగవంతుడు విరాట్ స్వరూపం

చాలామంది ఇప్పటికీ దేవుడు ఉన్నాడా..ఉంటే చూపండి అన్న వింతవాదన చేస్తుంటారు. ఉంటే ఎలా ఉంటాడో చూపాలంటారు. స్వామి వివేకానందుడు కూడా ఇలాగే వాదించేవారు. రామకృష్ణ పరమహంస సాహచర్యంతో దేవుడి గురించి ఆయన ఆలోచనా విధానం మారింది. నిజానికి దేవుడు శక్తి స్వరూపం..ప్రతి అణువులో వివిధ రూపాల్లో ఉంటాడన్న నిజం తెలుసుకోవడం లేదు. నిజానికి దేవుడు విద్యుచ్ఛక్తి లాంటివాడు. విద్యుత్తును ఒకసారి చూపమని అడిగితే ఎవరూ చూపించలేరు. విశాల విశ్వంలో సంభవించే నిరంతర పరిణామాలకు కారణమవుతున్నది, మనిషి మేధ అందుకోలేకపోతున్న అజ్ఞాతశక్తి–ఒకటే. గాలిలోని ప్రాణవాయువు జీవి కళ్లకు కనపడనంత మాత్రాన లేకుండా పోదు. దాన్ని జీవశక్తిగా నమ్ముతున్నప్పుడు జీవులకు ప్రాణం పోస్తున్న ఆ శక్తిని దేవుడనడానికి అభ్యంతరం ఉండకూడదు. దేవుడు లేడనేవారి మనోభావనలను నిరసించి గాయపరచడాన్ని హైందవ సనాతన ధర్మం ఎన్నడూ ఆమోదించలేదు. ఉన్నాడని చెప్పేందుకు తార్కిక వాదనలను వినిపించింది. దేవుడంటే ఎవరేది చెప్పినా వినగల సహనం నేర్పించింది. చార్వాకుడి నాస్తిక వాదాన్ని కించపరచలేదు. ఋషులకిచ్చిన గౌరవమే ఆయనకు ఇచ్చింది. విశ్వమంతా నిండి ఉన్న చైతన్యమంతా దేవుడేనని, అతడు రూపగుణ విశేషాలుండని తనలోనే ఉన్న దివ్య చైతన్యమని, అందులో తానొక అణువులో అణుమాత్రమైనా కాని అంశమని వేదాంతం తెలుసుకొమ్మంటుంది. వేదాంతం అర్థమైతే... దేవుడంటే వెలుగని గ్రహించి భౌతిక లోకంలో చీకట్లు తనను ఏ రూపంలో వేధిస్తున్నా మనిషి భయపడడు!అందుకే మనమంతా శక్తితో చూడాలి. అన్వేషించాలి. తపన చెందాలి. అపపుడే భగవత్ సాక్షాత్కారం దక్కగలదు. అందుకు ప్రయత్నం చేయకుండా దేవుడున్నాడా.. ఉంటే చూపమని అడిగే మూర్ఖుల వాదనలు పట్టించుకోరాదు.




## క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్
# 52వ పడిలోకి లిటిల్ మాస్టర్

భారత క్రికెట్ దిగ్గజం, ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులను సొంతం చేసుకున్న సచిన్ టెండూల్కర్ అంటే తెలియని వారు ఉండరు. పిన్న వయసులోనే క్రికెట్లోకి అడుగు పెట్టిన సచిన్ ఎన్నో ఉన్నత శిఖారుల అధిరోహించాడు. భారతరత్నను అందుకున్నాడు. ఇప్పటికీ పిల్లలంతా బ్యాట్ చేతపబడితే సచిన్‌లాగా ఫీలవుతుంటారు. ఈ నెల 24తో 52వ పడిలోకి సచిన్ ప్రవేశించబోతున్నాడు. క్రికెట్‌లో ఎన్నో మైలురాళ్లను అధిగమించి తన పేరుపై లెక్కలేనని రికార్డులు రాసుకున్న సచిన్ బర్త్ పుట్టిన రోజు అభిమానులకు చాలా ముఖ్యమైన రోజు. భారత క్రికెట్ చరిత్రలో సచిన్ లేకుండా పేజీ లేదు. సచిన్ పుట్టిన రోజు సందర్భంగా అతని గురించి అనేక ఆస్తకర విషయాల్లో కొన్ని ... ఫిబ్రవరి 1988లో సచిన్ టెండూల్కర్–వినోద్ కాంబ్లీ కలిసి 664 పరుగుల రికార్డు భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. పోటీ క్రికెట్‌లో ఇదే అత్యధిక భాగస్వామ్యం. ఆ మ్యాచ్‌లో సచిన్ 326 పరుగులతో అజేయంగా నిలిచాడు. నవంబరు 1989లో 16 ఏళ్ల వయసులో సచిన్ కరాచీలో పాకిస్థాన్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగు పెట్టాడు. అయితే తరువాత ఏడాది అంటే ఆగస్టు 14, 1990లో ఓల్డ్ మాంచెస్టర్‌లో జరిగిన టెస్టులో సచిన్ తొలి సెంచరీ నమోదు చేశాడు. 1996 వన్డే ప్రపంచకప్‌లో 523 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. 24 ఫిబ్రవరి 2010లో దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డేలో అజేయంగా 200 పరుగులు చేశాడు. దీంతో వన్డేల్లో డబుల్ సెంచరీ సాధించిన తొలి క్రికెటర్‌గా రికార్డులకెక్కాడు. అతని రికార్డులకు గాను భారతరత్న కూడా వరించింది.

# భూ భారతి చట్టం ద్వారా భూముల వివరాలన్నీ ఆన్లైన్లో

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



చిట్యాల క్రైమ్ మిర్రర్: తెలంగాణ భూ భారతి చట్టం (భూమి హక్కుల చట్టం- 2025 )పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా బుధవారం ఆమె నల్గొండ జిల్లా, చిట్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గతంలో ఉన్న ధరణి పోర్టల్ లో కొన్ని భూములు నిషేధంలో ఉంచి పార్ట్ బి లో ఉంచడం జరిగిందని, వాటికి పరిష్కారం లేకుండేదని,అయితే భూ భారతిలో భూములను నిషేధం లో ఉంచడానికి లేదని తెలిపారు. ఏదైనా వివాదాలు ఉన్న భూములకు హద్దులను నిర్ణయించి జియో కో-ఆర్డినేట్ ఏర్పాటు చేయవచ్చన్నారు. భూములకు సంబంధించిన వివరాలు ఆన్లైన్లో ఉంటాయని, రైతులకు ఆధార్ కార్డుల మాదిరిగానే భూదార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, దీని ఆధారంగా భూముల వివరాలను ఎక్కడినుండి అయినా తెలుసుకోవచ్చు అని అన్నారు. ఒక రైతు భూమిని కొనేముందు ఆన్లైన్లో పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాత ఎలాంటి భయం లేకుండా భూములను కొనుగోలు చేయవచ్చన్నారు.భూదార్ ఐ డి కార్డు వల్ల మోసాలు జరగడానికి అవకాశం లేదని, అలాంటి చట్టాన్ని రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిందని, ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు .ఒకవేళ పొరపాటున మ్యుటేషన్లు తప్పుగా జరిగినట్లయితే గతంలో సీసీఎల్ ఏ కమీషనర్ ఆఫీసుకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు అలాంటి అవసరం లేదని ,ఆర్డిఓ కు అప్పీళ్లు ఇచ్చే అధికారం ఉందని తెలిపారు. భూముల సర్వేలకు సంబంధించి ప్రభుత్వమే సర్వే చేయించి ఇస్తుందని ,ఇందుకుగాను లైసెన్స్ సర్వేయర్లను నియమించనుందని తెలిపారు. 99 శాతం భూ సమస్యలన్నీ తహసిల్దార్ తోనే పరిష్కారం అవుతాయని, కొన్ని సివిల్ వివాదాలకు సైతం భూ భారతిలో సమాధానం దొరుకుతుందన్నారు. భూముల రికార్డులను ప్రతి సంవత్సరం అప్డేట్ చేసే అధికారం ,సవరించే అధికారం, రికార్డులను భద్రపరిచే అధికారం అధికారులకు ఉందన్నారు. రైతు మోక మీద ఉండి భూదార్ ఐ డి కార్డు ఉంటే ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. ఆన్ సైడ్ ఖాతాలను కూడా భూభారత్ చట్టంలో సవరించే అవకాశం ఉందన్నారు ఎవరైనా మ్యుటేషన్ కు దరఖాస్తు చేసుకుంటే 30 రోజుల్లో తహసీల్దార్ చేయకపోతే 31 వ రోజు ఆటోమేటిక్ గా అవుతుందని తెలిపారు .సాదా బైనమాల సవరణలకే కాకుండా వివిధ రకాల సవరణలకు భూ భారతిలో అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసి రెడ్డి దయాకర్ రెడ్డి, ఎమ్మార్వో జీ కృష్ణనాయక్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు నర్రా వినోద మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వెలిమినేడు పిఎస్సిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి,ఏవో గిరిబాబు,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకన్న,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, పట్టణాధ్యక్షుడు చిన్న మల్లయ్య, దుబ్బాక రజనీకాంత్ రెడ్డి,అద్దెల లింగారెడ్డి, అద్దెల నర్సిరెడ్డి, జనగాం రవీందర్ గౌడ్, యాకరి లింగ స్వామి, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వాన్ని చాటుకున్న పూర్వ విద్యార్థులు

### తోటి స్నేహితురాలులకి ఆర్థిక సహాయం అందజేసిన పూర్వ విద్యార్థులు



బీబీనగర్ క్రైమ్ మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా: బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో ఎస్ఎస్ సి 2006 - 2007 బ్యాచ్ ఆధ్వర్యంలో స్నేహితురాలికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.తమతో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థి లావణ్య కిడ్నీ ఫెయిల్యూర్ సమస్యతో బాధపడుతుందని,విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు తోటి స్నేహితురాలికి ఆమె మనోధైర్యం కోల్పోకుండా ఉండేందుకు,ఆమెకు అండగా మేమంతా ఉన్నామని భరోసా కల్పించి,ఆమెలో ఆత్మస్థైర్యాన్ని నింపి,ఈ సమయంలో ఆమె ఆరోగ్యం కోల్పోకుండా ఉండేందుకు రూ.20,000/-వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా మరో స్నేహితురాలు గీతాంజలి భర్త గుండెపోటు (హార్ట్ స్ట్రోక్) కారణంగా అకస్మాత్తుగా మరణించారు విషయం తెలుసుకున్న విద్యార్థులు దుఃఖ సమయంలో ఆమెకు కాస్త సహాయం చేయడం,అండగా నిలవడం అవసరం అని గీతాంజలికి మనోధైర్యాన్ని కల్పించి ఆమె కుటుంబానికి మేమున్నామంటూ ముందుకు వచ్చి రూ.20,000/-వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన పూర్వ విద్యార్థులు.ఆర్థిక సహాయం చేసిన పూర్వ విద్యార్థులు ఇటికల నవీన్,జావాజీ సునీల్,పుట్ట శ్రీకాంత్,టంగుటూరి నరసింహ,చిరుగురాజు శివకుమార్,నీలకంఠ శ్రీకాంత్,చిందం గిరీష్,తాతరి లక్ష్మణ్,థలారి లింగం,చింతల రవి,మహేష్ అనంత్ రామ్,నితిన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## తిరుమలపురం (పిడి) గ్రామంలో నంచర్ల సింగిల్ విండో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాని ప్రారంభిచారు...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండల తిరుమలాపూర్(పి డి)గ్రామం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ మంత్రి వేణు బుధవారం రోజున ప్రారంభించారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి, అమ్మి మోసపోవద్దని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుంది అన్నారు. వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకానికి రూ.2320, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2300 మద్దతు ధర లభిస్తుందన్నారు. రైతులు పండించిన తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు.?కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు కాశ గంగాధర్, మైనార్టీ మాజీ కో అప్సన్ మహమ్మద్ అలీ?, కస్తూరి హరి, కిరణ్, గాదె అంజనేయులు,నలుగొండ రాజీ రెడ్డి, ఉస్కెమల్ల సత్యం,పబ్బా ప్రభాకర్, లక్ష్మణ్,మస్కం ఆంజనేయులు, చెవులమద్ది లచ్చయ్య, చిర్ర చంద్రయ్య, చిర్ర భూధవ్వ? నిర్వాహకులు పబ్బా రఘు? గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.




## పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ

### జమ్ము కాశ్మీర్లో జరిగిన దాడికి నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన



గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా: జమ్మూ కాశ్మీర్లో మంగళవారం హిందువులను లక్ష్యంగా చేసుకొని ఇస్లామిక్ తీవ్రవాదులు చేసిన కాల్పులలో పర్యాటకులు దారుణంగా మరణించిన ఘటనపై వివిధ పార్టీల నాయకులు ఖండించారు ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి శ్రద్ధాంజలి గా గుండాల మండల కేంద్రంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు కార్యక్రమంలో యువకులు, గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## గురుకుల ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించినా విద్యార్థులను అభినందించిన మాజీ వైస్ ఎంపీపీ,,,!

### ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ నా సహాయ సహకారాలు అందిస్తా రాజేష్ పటేల్,,,!

క్రైమ్ మిర్రర్ కొందుర్గు: కొందుర్గ్ దళిత వాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురుకుల ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించినా విద్యార్థులను అభినందనలు తెలిపారు గ్రామస్తులుఉపాధ్యాయులు,4 వ తరగతి లో చదివిన 19 మంది విద్యార్థులలో 16 మంది విద్యార్థులు గురుకుల పాఠశాల యొక్క ప్రవేశ పరీక్ష లో మంచి మార్కులు సంపాదించి వివిధ గురుకుల పాఠశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియపారు కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలనుండి దళిత వాడ పాఠశాల నుండి 200 పైగా విద్యార్థులు తెలంగాణాలోని వివిధ గురుకులాలకు ఎంపిక కావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.అదేవిధముగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ నా సహాయ సహకారాలు అందిస్తా అని రాజేష్ పటేల్ అన్నారు, గత 9 సంవత్సరాలుగా విద్య వాలంటీర్ ను పెట్టి నెల నెల జీతం ఇచ్చి విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేస్తున్న కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు.ఈ కార్యక్రమంలో చౌడపూర్ ప్రభాకర్, రమేష్ మాస్టర్, వాసురి, కొత్త శంకర్, భాస్కర్, ఉపాధ్యాయులు, తలిదండ్రులు,విద్యార్థులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## హిందువులపై దాడికి నిరసనగా పాకిస్తాన్ జెండా దగ్ధం



సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 23(క్రైమ్ మిర్రర్): కాశ్మీర్లో హిందువులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన మారణకాండ కు నిరసనగా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహం నుండి క్యాండిల్ ర్యాలీ నిర్వహించి నిరసనతో స్థానిక చౌరస్తారో పాకిస్తాన్ జెండాను దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి విచ్చేసి మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాదులు అక్కడికి వెళ్లిన పర్యాటకులను హిందువా ముస్లిమా అని అడిగి హిందువులను నిర్ధారించుకున్న తర్వాత చంపడం చాలా దారుణమైన చర్య అని దీనిని ఖండిస్తూ దేశవ్యాప్తంగా బిజెపి నిరసన కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పుడైనా హిందువులందరూ ఏకం కావాలని ఉగ్రవాదం దేశమంతా పాకి మన ప్రాంతానికి కూడా వచ్చే ప్రమాదం ఉందని తీవ్రవాదులకు వ్యతిరేకంగా హిందూ ధర్మ రక్షణ కోసం దేశం కోసం పనిచేసే భారతీయ జనతా పార్టీ ని ఆదరించాలన్నారు.ఈ కార్యక్రమంలో బచ్చన బోయిన దేవేందర్ యాదవ్, భాస్కర్ నరసింహ, వంగరి రఘు, జక్కర్తి బిక్షం, బండమీది కిరణ్, గూడూరు ఇంద్రసేన రెడ్డి, ఉప్పగుల గిరి బాబు, సుర్వి వెంకటేష్, బద్దం యాదయ్య, మంజునాథ్ రెడ్డి, శ్రీశైలం, నరసింహ, వెలిజాల శ్రీను, మల్లేష్, వెంకటేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కెఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకురాలు శ్రీమతి రాజేశ్వరమ్మ

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా దోమ మండల మోత్కూర్ గ్రామానికి చెందిన మంగలి లక్ష్మయ్య అలవేలు దంపతుల కుమార్తె అనిత నవీన్ వివాహ వేడుకలలో కెఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు శ్రీమతి రాజేశ్వరమ్మ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొడంగల్ నియోజకవర్గం ముత్యాల మండలం చిలుమూరు మైలారం గ్రామంలో జరిగిన ఈ వివాహానికి ఆమె హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ, ధనఏశ్వర్,లింగయ్య,కృష్ణయ్య,రాములు,సారంగి, ఆంజనేయులు,భాగ్యమ్మ,కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు




## ప్రహల్గాం ఉగ్రదాడికి నిరసనగా బిజెపి నేతల క్యాండిల్ ర్యాలీ

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) హిందువులనే లక్ష్యంగా పెట్టుకొని ఉగ్రవాదులు జమ్మూ కాశ్మీర్ అనంత్ నాగ్ జిల్లా పహల్గామ్ లోని బైనారస్ లోయను సందర్శించడానికి వచ్చిన పర్యాటకులపై హిందువులనే లక్ష్యంగా పెట్టుకుని ఉగ్రవాదులు జరిపిన దాడిలో 25 మందికి పైగా పర్యాటకులు మృతి చెందారు. ఈ సంఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ చనిపోయిన వారికి నివాళులు అర్పించడానికి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2 బీజేపీ అధ్యక్షులు తులసి ముకేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం జిల్లెలగూడ బొడ్రాయి దగ్గర నుండి కాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## జమ్ముకశ్మీర్ ఉగ్రదాడిని ఖండిస్తూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నేతృత్వంలో క్యాండిల్ ర్యాలీ





గండిపేట్ :(క్రైమ్ మిర్రర్): జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో అమాయక పౌరులపై జరిగిన క్రూరమైన ఉగ్రదాడిని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో బుధవారం సాయంత్రం మైలర్ దేవ్ పల్లిలో ఆయన ఆధ్వర్యంలో ఘనంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారంతా మౌనంగా నివాళులు అర్పిస్తూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సంఘీభావం ప్రకటించారు. శాంతియుత ఐక్య భారత్ కోసం ప్రజలు ఒకతాటిపై ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ఇలాంటి పిరికిపంద ఉగ్రవాద చర్యలు భారత దేశ ఐక్యతను సమగ్రతను ఎప్పటికీ దెబ్బతీయలేవు. అమాయక ప్రజల ప్రాణాలను బలిగొంటూ భయాందోళన కలిగించే ప్రయత్నాలను ఖండించాలి. ఇది కేవలం ఒక ప్రాంతానికి చెందిన సమస్య కాదు. దేశం మొత్తంగా ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే సమయమిది. కేంద్ర ప్రభుత్వం ఈ దాడికి బాధ్యులైన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలి అని అన్నారు.అలాగే దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎన్ ధనంజయ్, కాశి గారి యాదగిరి నేత, ప్రేమ్ గౌడ్,ఆడికే అర్జున్, బస శ్రీనివాస్ నేత, కళ్లెం లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,బోనకుర్తి రాము నేత, ఓం ప్రకాష్, గట్టయ్య,మామిడి శెట్టి శ్రీనివాస్ నేత, ఖలీల్, నాని, ఆంజనేయులు,యంజాల శేఖర్ నేత,శరణమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక కార్యకర్తలు, యువజన విభాగం సభ్యులు, పెద్దఎత్తున పాల్గొన్నారు..........

## మారుతి సుజుకి షోరూంను ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమోహన్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో మారుతి సుజుకి నూతన షోరూంను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుద్యోగులకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తుందని,నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని ఎంచుకొని పదిమందికి ఉపాధి కల్పించాలని వారు సూచించారు.ఈ సందర్భంగా మారుతి సుజుకి షోరూం యజమాన్యం ఎమ్మెల్యే గారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, స్వేరో ఇంటర్నేషనల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉపాధ్యాయులు లక్నపూర్.శ్రీనివాస్, అంబేద్కర్ సంఘాల విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ఉపాధ్యాయులు మంచన్పల్లి శ్రీనివాస్, మారుతి సుజుకి షోరూం సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా జరగాలి

### భూగర్భజలాల పెంపుకై ఇంకుడుగుంతల నిర్మాణంకు ప్రజలు సహకరించాలి



ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ): వేసవి కాలంలో త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పటిష్ఠ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ అన్నారు. బుధవారం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా, ఇంకుడుగుంతల నిర్మాణం పై అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంటింటికి త్రాగునీటి సరఫరాలో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, ఇబ్బందులు, పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, క్లియర్ చేసిన దరఖాస్తుల ఫాలోఅప్ తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వేసవి కాలంలో ఎక్కడ త్రాగునీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కడ త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా వేసవి కాలంలో ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా జరగాలని, దీనికి అనుబంధంగా ఎక్కడ ఇబ్బందులు రాకుండా ముందుగానే చెక్ చేసి పెట్టుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలని, అవసరమైన చోట తాత్కాలిక ప్రత్యామ్నాయ పనులు చేపట్టాలని అన్నారు. త్రాగునీరు సరఫరా సమయపాలనంగా ఇచ్చే విధంగా సిబ్బంది పనిచేయాలన్నారు. ప్రతి కమర్షియల్ భవనాలు, అపార్ట్మెంట్, వ్యాపార సముదాయాలు, ఇంటి ప్రక్కన ఖాళీ స్థలం ఉన్న వారు ఇంకుడుగుంతల ఏర్పాటును తప్పనిసరిగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తమ పరిధిలో వార్డ్ ఆఫీసర్లు ప్రతి ఇంటిని సందర్శించి ఇంకుడుగుంతల నిర్మాణం పై అవగాహన కల్పించాలన్నారు. ఇంకుడు గుంతల ద్వారా వర్షపు నీటిని భూగర్భజలాలుగా మారుస్తూ నీటి నిల్వలను మెరుగుపరచవచ్చని అన్నారు. దోమల వ్యాప్తి తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డివో సన్యాసయ్య, పబ్లిజ్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదంపై మోదీ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్న రాజేంద్రనగర్ బిజెపి ఇంచార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

### భారత మాతాకీ జై!" నినాదాలతో గగనభేధించిన ఆరంఘర్ చౌరస్తా

### ఉగ్రదాడిపై ఆగ్రహం: ఆరంఘర్‌లో పాక్ దిష్టిబొమ్మ దహనం

### దేశ భద్రతపై దాడికి బీజేపీ కౌంటర్ – "మా సహనాన్ని పరీక్షించొద్దు





గండిపేట్ :(క్రైమ్ మిర్రర్): జమ్మూ కాశ్మీర్‌లోని పాహల్గాంలో ఇటీవల జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ రాజేంద్రనగర్ సర్కిల్ బీజేపీ ఆధ్వర్యంలో ఆరంఘర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ దిష్టిబొమ్మ దహనం చేయబడింది. అమరులైన జవాన్ల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "భారత మాతాకీ జై! జమ్మూ కాశ్మీర్‌లో పాహల్గాం వద్ద జరిగిన ఉగ్రదాడి దేశానికి తలవంచే ఘటన. మన దేశ భద్రతా సిబ్బంది ధైర్యంగా దేశాన్ని రక్షిస్తుంటే, ఉగ్రవాదులు వెనకేసి దాడులు చేస్తారు. ఇది మానవత్వానికి, దేశ భద్రతకు, ప్రజాస్వామ్యానికి స్పష్టమైన సవాలు. ఈ ఘటన వెనుక పాక్ మద్దతుతో పనిచేస్తున్న ఉగ్రసంస్థలే ఉన్నాయని స్పష్టంగా తెలుస్తోంది. అలాంటి కుట్రలతో భారత్‌ను వెనక్కి నెట్టాలని చూస్తే అది కలలోనైనా సాధ్యం కాదు. మా దేశం శాంతికి ప్రతీక, కానీ శత్రు ముఖాలను తట్టుకునే శక్తి కలిగిన సింహం కూడా. కేంద్రంలో మోదీ ఉన్నారు ఉగ్రవాదం వంటి చెలరేగిన కుట్రలను చూస్తూ ఊరుకోరు. దేశం మీద దాడి చేస్తే అది భారతీయుల గుండెలను తాకుతుంది. ఒక్కో జవాన్ ప్రాణం వెనుక కోట్లాది భారతీయుల గౌరవం ఉంటుంది. అందుకే పాక్ కు మేము స్పష్టంగా చెబుతున్నాం %-% మా సహనాన్ని పరీక్షిస్తే, దానికి తగిన ప్రతిఫలాన్ని అనుభవించాల్సి వస్తుంది. ఇదే సందేశంతో ఈరోజు మేము పాకిస్తాన్ దిష్టిబొమ్మను దహనం చేసి, అమరులైన వీర జవాన్లకు నివాళులు అర్పించాము. వారి త్యాగం వృథా కాదు. దేశ భద్రత కోసం ప్రతి భారతీయుడు ఒక జవానుగా సిద్ధంగా ఉన్నాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమురయ్య, , కోరని సదానంద్, భీమ అర్జున్ రెడ్డి, మహాలింగం గౌడ్, ఎస్. విజయ్ కుమార్, కాడేంసుధాకర్, జోగిరవి, రాచూరి రాజశేఖర్, సోల్కర్ రెడ్డి,ఎన్ జగన్, డి.లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, జి. బాబురావు, డివిజన్ అధ్యక్షులు అడికె జనార్ధన్, నర్సిరెడ్డి,బబ్లు, పాండు యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, ఉత్తం కిరణ్, శంకర్ రెడ్డి , సులిగె వెంకటేష్, కిరణ్ చారి,నాగేష్ యాదవ్, హరి కిషన్, జి, రవి కాంత్ రెడ్డి, ఎస్ విటల్, బండారి బాలకృష్ణ, బిక్షపతి యాదవ్,సందీప్ ముదిరాజ్, వల్లూరి శ్రీనివాస్, కోరని క్రాంతి, రాహుల్ రెడ్డి, రావుల భాస్కర్, మురళీధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నర్సిరెడ్డి, రాకేష్ గౌడ్, కొండల్, అంజి,ఉమా, ఎడ్లకాడి రవి మరియు హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.....

## గురుకుల పాఠశాలకు ఎంపికైన విద్యార్థులను సన్మానించిన ఉపాధ్యాయులు





క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: తెలంగాణ గురుకుల పాఠశాల అర్హత పరీక్షలలో ఎంపికైన విద్యార్థులను కుల్కచర్ల మండలం చెల్లాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్ అధ్యక్షతన వారిని ఘనంగా సన్మానించారు.బుధవారం చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల యొక్క తల్లి దండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మా పాఠశాల నుండి తెలంగాణ గురుకుల పాఠశాలకు విద్యార్థులు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని, విద్యార్థులు ఎంపిక కావడంలో ఉపాధ్యాయుల పాత్ర అలాగే తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉందని వారు సూచించారు. పాఠశాలకు విద్యార్థులను క్రమం తప్పకుండా పంపించిన తల్లిదండ్రులను కూడా ఘనంగా సన్మానించారు.ఈ సంవత్సరం పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోస్గి భారతమ్మ,మాజీ సర్పంచ్ పోలేపల్లి చంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కోస్గి అమృతయ్య,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బెందూరి రాములు,ఆర్మీ జవాన్ పుట్టపాటి శ్రీశైలం, నంచర్ల నర్సింలు దంపతులు, బొల్లు కేశవులు,కోస్గి వెంకటేష్ గౌడ్ దంపతులు,దానగాళ్ల రాజు,కోస్గి మొగులయ్య, పర్వతపురం పెద్ద అంజయ్య, కొండ కిష్టయ్య,కొండ అనంతయ్య,మట్టం రాములు, బొల్లు.బాలయ్య, అనంతయ్య,లింగంపల్లి రమేష్,దానగాళ్ల హన్మమ్మ, దానగాళ్ల మాధవి,కోస్గి లక్ష్మమ్మ,నంచర్ల అనంతమ్మ, లింగంపల్లి పావని,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, దస్తయ్య విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పుత్రుని కుటుంబానికి మాజీ ఎంపీ నామ సహాయం

## పద్మశ్రీ వనజీవి రామయ్య దశదిన కర్మ నిమిత్తం నామ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ): ఇటీవల పరమపదించిన ప్రముఖ పర్యావరణవేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య గారి దశదిన కర్మ గురువారం జరగనున్న నేపథ్యంలో, ఆయన కుటుంబానికి ఆర్థికంగా తోడుగా నిలవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గారి ఆదేశాల మేరకు, నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా కొంత నగదు సహాయాన్ని అందించారు. ఇటీవల రామయ్య స్వగృహానికి నామ వచ్చినప్పుడు వారి కుటుంబానికి అండగా వుంటానని రామయ్య కుటుంబ సభ్యులకు నామ చెప్పడం జరిగిందని అందులో భాగంగా ఈ సాయాన్ని బుధవారం నాడు ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి లో రామయ్య స్వగృహం లో వారి సతీమణి జానమ్మకు బీఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ౌ%వనజీవి రామయ్య గారు పర్యావరణ పరిరక్షణ కోసం చేసిన సేవలు భారతదేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. చెట్లను మనుషులుగా చూస్తూ వాటిని సంరక్షించడం ఆయన జీవిత ధ్యేయంగా మారిందని పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రకృతి పట్ల ప్రేమ, పట్టుదల, త్యాగానికి చిరునామా అన్నారు. నామ నాగేశ్వరరావు గతంలో కూడా పలు సందర్భాలలో వనజీవి రామయ్య గారిని వ్యక్తిగతంగా కలుసుకుని, ఆయన సేవలను అభినందించారని, అంతే కాకుండా వారి చేసే కార్యక్రమాలకు నామ తోడ్పాటు అందజేసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. దశదిన కర్మకు అవసరమైన ఖర్చులను కొంతవరకూ భరించేందుకు ముందుకొచ్చిన నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సమయాల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా మానవతా విలువలతో స్పందించటం అభినందనీయం అని పలువురు ప్రజాప్రతినిధులు వ్యాఖ్యానించారు. వనజీవి రామయ్య గారు తన జీవితాంతం వృక్షాలను ప్రేమిస్తూ, వాటి పరిరక్షణకే తన జీవితాన్ని అంకితంగా గడిపారని తెలిపారు. వనజీవి రామయ్య మహోన్నత వ్యక్తి అని వారి కుటుంబానికి అండగా నిలవడం మన బాధ్యత అన్నారు. నామ నాగేశ్వరరావు నిరంతరం ప్రజల కోసం పాటుపడే నాయకుడే కాకుండా మానవతావాదిగా ఆయన చేసే సేవ కార్యక్రమాలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ బీఆర్ఎస్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, గొడ్డేటి మాధవరావు, వాకాదని కోటేశ్వరరావు, పాల్వంచ రాజేష్, బానోత్ కృష్ణ, శీలం రవికుమార్, ఏపూరి తరుణ్, మేకల ఉదయ్ కుమార్, ఆలకుంట వెంకటేష్, డి.ఎల్లయ్య, పి.ఎల్లయ్య, డి.బాబు, పి.లక్ష్మయ్య, జి.వెంకటేష్, కల్లెం సీతయ్య, ఎరపుల రాజా, ఏడుకొండలు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## మాజీ వైస్ ఎంపీపీ తల్లి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 23(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలపోర్లగడ్డ తండా లో మాజీవైస్ ఎంపీపీ రాజు నాయక్ తల్లి అంగోత్ పట్టు ప్రధమవర్ధంతి కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు నర్రి నర్సింహా జిల్లా నాయకులు కూసుకుంట్ల సత్తిరెడ్డి,మాజీ ఎంపీటీసీ శివరాత్రి సాగర్ మాజీ పిఏసిఎస్ చైర్మన్ గడ్డం మురళిందర్ రెడ్డి, మన్నే ఇంద్రసేన రెడ్డి,రాచకొండ గిరి తదితరులు పాల్గొన్నారు

## డ్రైనేజీ క్లీనింగ్ పనులు పరిశీలించిన కమీషనర్ శరత్‌చంద్ర

గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్‌లోని కపిలనగర్ కాలనీలో అండర్ డ్రై నేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. బండ్లగూడ జాగీరులో సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఆపరేటర్స్‌తో మేకనైస్డ్ అండర్ డ్రై నేజీ క్లినింగ్ మాత్రమే జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు వెంకటేష్, రాము తదితరులు పాల్గొన్నారు.




# బంగ్లాదేశీ యువకుడికి బర్త్ సర్టిఫికెట్ జారీ

## సిటీ టాస్క్‌ఫోర్స్ అదుపులో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి
## బంగ్లాదేశీని అదుపులోకి తీసుకున్న ఫోర్స్






గండిపేట్(క్రైం మిర్రర్):బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వలస వచ్చిన ఓ యువకుడికి నార్సింగి మున్సిపాలిటీ నుంచి బర్త్ సర్టిఫికెట్ జారీ అయింది. దీన్ని ఆధారంగా అతడు పాస్ పోర్టు కోసం ధరఖాస్తు చేసుకున్నాడు. వెరిఫికేషన్ నేపథ్యంలో ఈ విషయం వెలుగులోకి రావడంతో సికింద్రాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగారు. నార్సింగి మున్సిపాలిటీలో పని చేస్తున్న ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగితో పాటు సదరు బంగ్లాదేశ్ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠాలో ఇంకా ఎవరెవ్వరు ఉన్నారనేదానిపై ఆరా తీస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి నార్సింగి మున్సిపాలిటీ కార్యాలయంలో సుధీర్ అనే వ్యక్తి ఆరేళ్లుగా ఔట్‌సోర్సింగ్ విభాగంలో పని చేస్తున్నాడు. దీనికి ముందు అతడు జీహెచ్ఎంసీ కార్యాలయంలో పని చేశాడు. అధికారులు ఇతడికి జనన, మరణ ధృవీకరణ జారీ చేసే బాధ్యతలను అప్పగించారు. దీన్ని తనకు అనుకూలంగా మార్చుకున్న సుధీర్ బంగ్లాదేశీయుడికి నార్సింగిలో జన్మించిన వ్యక్తిగా జనన ధృవీకరణ పత్రం జారీ చేశాడు. దాదాపు రెండేళ్ల క్రితం ఈ పత్రం తీసుకున్న బంగ్లాదేశ్ యువకుడు ఇటీవల పాస్‌పోర్టు కోసం ధరఖాస్తు చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో జరిగిన పోలీసుల వెరిఫికేషన్‌లో విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో రంగంలోకి దిగిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు సుధీర్‌తో పాటు సదరు వ్యక్తి అదుపులోకి తీసుకున్నారు. మరింత లోతుగా విచారణ%–%నార్సింగి మున్సిపాలిటీ కమీషనర్. మున్సిపల్ కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్న సుదీర్ రెండు సంవత్సరాల క్రితం ఒకరికి అప్పటి కమీషనర్ సత్యబాబు డిజిటల్ సంతకంతో జనన ధృవీకరణ పత్రం జారీ చేసినట్లు తెలిసింది. అది నకిలీదని, దానిపై విచారణ చేస్తున్నామని, అతన్ని అదుపులోకి తీసుకుంటున్నామని అక్రమాలన్నిటిని వెలుగలోకి తేవాలని, విచారణకు పూర్తి స్థాయిలో సహకరిస్తామని వరాఇక తెలిపారు. అవసరమైతే మరింత లోతుగా విచారణ చేయాలని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసే విషయాన్ని పరిశీలిస్తున్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య

గండిపేట్(క్రైం మిర్రర్): ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బిహార్ రాష్ట్రానికి చెందిన టింకుకుమార్(31) భార్య, పిల్లలతో కలిసి టీఎన్‌జీవోస్ కాలనీలో ఉంటూ కార్మికుడిగా పని చేస్తున్నాడు. మద్యానికి అలవాటుపడి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. తల్లికి ఫోన్ చేసి తాను చనిపోతున్నానని చెప్పి ఫ్యాన్‌కు ఉరి వేసుకోని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసిన మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్య ప్రాముఖ్యతను తెలుసుకోని క్రమశిక్షణతో చదువుకోవాలి

**మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ కస్తూరి నరేందర్**



గండిపేట్(క్రైం మిర్రర్): విద్య ప్రాముఖ్యతను తెలుసుకోని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ కస్తూరి నరేందర్ అన్నారు. పుప్పాలగూడ ప్రాథమిక పాఠశాలలో ప్రస్తుతం తగరతులు ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రొగ్రెస్ రిపోర్టులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపల్ మంగ్యానాయక్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మణికొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ ప్రజాభిప్రాయ సేకరణ

గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ బీఆర్ఎస్ పార్టీ గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట శ్రీరామ్‌నగర్, సెక్రటేరియట్ కాలనీలో పర్యటించారు. పందెంవాగు నాలా చెత్తాచెదారం మూలానా మురికి నీటి పారుదల సక్రమంగా లేకపోవడంతో, పరిశుభ్రత పూర్తిగా కరువై నీరు నిలువ ఉండడం వల్ల భరించలేని కంపు వాసనతో పాటు దోమల బెడదతో బాధపడుతున్నారన్నారు. పందేవాగు పక్కనే పార్కుకు నిర్దేశించిన ప్రాంతమంతా చెత్తాచెదారంతో నిండిపోయిందన్నారు. ఒక పక్క ప్రభుత్వ స్థలాలు లేవని చెబుతూనే ఉన్న ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవడంలో మున్సిపల్ అధికారులు విఫలమవుతున్నారు. వీధి కుక్కల బెడద అధికంగా ఉందన్నారు. కొత్తగా రోడ్లు వేయాలని ప్రజలకు డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ గుంతలుగా ఉన్న వాటిని పరిష్కరించాలన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మణికొండ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల ధనరాజ్,అందెల లక్ష్మణ్‌రావు, బుద్దోళ్ల బాబు, మల్యాద్రినాయుడు, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, బిట్లుగా రాజు, శ్రీనివాస్‌చారి, సంఘం శ్రీకాంత్, కిరణ్, యాలాల, జైరామ్, సుమనళిని తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్ Voice of Anti Corruption

విలేకరులు కావలెను

క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.

ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

93934 46188

# కళాణలక్ష్మీలో తులం బంగారం హామీ ఏమైంది సారూ..

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్




గండిపేట్(క్రైం మిర్రర్): తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అన్ని అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్ ఆరోపించారు. తెలంగాణలో కళ్యాణలక్ష్మి పథకంలో భాగంగా ఇస్తామన్న తులం బంగారం ఎక్కడ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. విషయానికి వస్తే ఈ అబద్దాల కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలలో భాగమే ఈ తులం బంగారం అన్నారు. అయితే ఎలక్షన్ ప్రచారంలో కళ్యాణ లక్ష్మీ పథకంలో భాగంగా కేసీఆర్ ఇస్తున్న లక్ష రూపాయలను కలిపి తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు తులం బంగారం ఊసే లేదన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆర్థిక పరిస్థితి బాగాలేదని మీడియా సమావేశం నిర్వహిస్తాడు, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజల దగ్గరికి వెళ్లి ఈ అబద్ధపు హామీలు ఇచ్చినందుకు మన్నించండి అని క్షమాపణలు చెప్పాలన్నారు. లేదా తక్షణమే కళ్యాణలక్ష్మీ 1 లక్షల రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే పోస్టర్ ఆవిష్కరణ

గండిపేట్(క్రైం మిర్రర్): కాటేదాన్ కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్ ముఖ్యఅతిథిగా హజరై మే 1వ తేదీన మేడేను పురస్కరించుకోని మండల పరిధిలోని ప్రతి డివిజన్ అడ్డాల వద్ద సీఐటీయూ జెండాలను ఎగరవేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పనిదినాన్ని అమలు చేయకుండా 12 గంటలు యజమానులకు అనుకూలంగా చట్టాలను తీసుకువచ్చిందన్నారు. సుప్రీంకోర్టు కనీస వేతనం 26 వేలు కార్మికులకు అందించాలని తీర్పిస్తే కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. నాలుగు లేబర్ కోర్డులను అమలులోకి తేచ్చి కార్మికులను ముప్పుతిప్పలు పెడుతుందన్నారు. ఒకవైపు నిత్యవసర సరుకులు పెంచుతూ మరో వైపు కార్మికుల చట్టాలను నాలుగు లేబర్ కోర్డులుగా తీసుకోచ్చి కార్మికుల నడ్డి విరగగొడుతుందన్నారు. మే 20వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె చేపడుతున్నామన్నారు. నాలుగు లేబర్ కోర్డులకు వ్యతిరేకంగా అందరూ ఏకమై ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కాటేదాన్ క్లస్టర్ పారిశ్రామిక కోశాధికారి పి.సి.కె.భాస్కర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి



వెంకటయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బజ్జలకూర స్వామి, రమేష్, శివ, రాంచందర్, చంద్రకళ, శైలజ, లక్ష్మమ్మ, రమా, ఉమా, వేణు, ప్రమీల, అశోక్, యాదమ్మ, ప్రవీణ్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి గుత్త ప్రేమ్చందర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 23(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రజా జ్యోతి రిపోర్టర్ చిలువేరు వీరేశం - అరుణ దంపతుల కుమార్తె ప్రణీత- దినేష్ దంపతుల వివాహం జయ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, గుత్త ప్రేమ్చందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుత్త ప్రేమ్చందర్ రెడ్డి, మందు గుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, పాలకూర గిరి, ఉప్పల కృష్ణ, సుర్కంటి జనార్దన్ రెడ్డి, రాచకొండ రమేష్ బాబు, చిలువేరు అంజయ్య, వెంకటేష్, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల నాగరాజు, కొండ నవీన్ గౌడ్, బొమ్మ గోని రమేష్, బద్దుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## కోకాపేట్‌లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్

**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట్‌లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలను చేతపట్టుకోని ప్రజలకు రాజ్యాంగ పరిరక్షణకై అవగాహన కల్పించారు. కేంద్రంలోని బీజేపీప్రభుత్వం అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ టి.మల్లేష్‌ముదిరాజ్, అధ్యక్షుడు అశోక్‌యాదవ్, నార్సింగి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోపాలవిజయ్‌బాబు, 5వ వార్డు కౌన్సిలర్ శివారెడ్డి, దుర్గేష్‌యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగ్రదాడికి వ్యతిరేకంగా క్యాండిల్ ర్యాలీ



గండిపేట్(క్రైం మిర్రర్): జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదుల కాల్పులకు నిరసనగా రాజేంద్రనగర్‌లో క్యాండిల్ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. డైరీఫామ్ చౌరస్తా వద్ద ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రదర్శన, నిరసన కార్యక్రమాలతో పాటు క్యాండిల్స్‌ను చేతపట్టుకోని ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం చనిపోయిన కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తీవ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. చనిపోయిన కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## నార్సింగి పోలీస్‌స్టేషన్‌కు అఘోరి శ్రీనివాస్

గండిపేట్(క్రైం మిర్రర్): పూజల పేరుతో ఓ మహిళ నుంచి డబ్బులు వసూలు చేసిన అఘోరి శ్రీనివాస్‌ను నార్సింగి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యూపి నుంచి తెల్లవారుజామున నార్సింగి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పూజల పేరుతో ఓ మహిళ నుంచి పది లక్షలు కాజేసీ మోసం చేసిన కేసులో అరెస్టు చేశారు. ఇప్పటికే అఘోరి మోసాల పట్ల ఆధారాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఏసీపీ ఆధ్వర్యంలో విచారణ అనంతరం రిమాండ్‌కు తరలించే అవకాశం ఉంది.



## జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడులకు నిరసనగా బాబుల్ రెడ్డి నగర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ



గండిపేట్ :(క్రైమ్ మిర్రర్): జమ్మూ కాశ్మీర్‌లోని పహాల్గం ప్రాంతంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పులకు నిరసనగా, బాబుల్ రెడ్డి నగర్‌లో స్థానికులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. వీధి వీధిగా సాగిన ఈ ర్యాలీలో ప్రజలు దేశ భద్రతా బలగాలకు మద్దతుగా నినాదాలు చేశారు. దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ, ఈ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు , మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి దేశ హృదయాన్ని కలిచివేసింది. నిర్ఘాతంగా ప్రాణాలు కోల్పోయిన సైనికుల త్యాగాన్ని దేశం మరచిపోదు. దేశ భద్రత కోసం వీరు చేసిన త్యాగం వెలకట్టలేనిది. మేము ప్రతి ఒక్కరిని దేశ భద్రతా బలగాలకు మద్దతుగా నిలవాలని కోరుతున్నాం. యువత దేశభక్తి పట్ల చైతన్యంతో ముందుకు రావాలి. ఈ ర్యాలీ ద్వారా మనం దేశానికి, సైనికులకు మద్దతుగా ఉన్నామన్న సంకేతాన్ని పంపించాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ గుప్తా, ఉప్పల్ శీను, కాళిదాస్,సందీప్, సునీల్, కిషోర్, రాయుడు, జగన్, సురేష్, దినేష్, గోపాల్ నాయక్, కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడి అమానుషం

### మైనార్టీ నాయకులు మీర్ మహమ్మద్ అలీ



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: ఉగ్రవాదులు అమాయకులను పొట్టన పెట్టుకోవడం అత్యంత బాధాకరమని మైనార్టీ నాయకులు మీర్ మహమ్మద్ అలీ అన్నారు.బుధవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడి ఘటనను అన్ని కోణాల్లో పరిశీలన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉగ్రవాదానికి బలి అయిన అమాయకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలో సయ్యద్ ఆదిల్ హుస్సేన్ ఉగ్రవాదులతో పోరాడి భారత పర్యటకులను రక్షించే ప్రయత్నం చేసి ఈ ప్రయత్నంలో ఉగ్రవాదుల చేతిలో బలైపోయాడని ఆయన పేర్కొన్నారు. మానవత్వం మరిచి హిందూ ముస్లిం అనే తేడా లేకుండా ఉగ్రవాదులు అందరిని చంపారని అలీ పేర్కొన్నారు. మతాల మధ్య రాజకీయాలు చేయకుండా వాస్తవాలను పరిశీలించి ఉగ్రవాదులను అంతమొందించే లక్ష్యం భారత్ కు ఉండాలని అన్నారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని కోరారు. ఈ సమయంలో వాస్తవాలను పక్కదారి పట్టించకుండా నిజాలను నిర్భయంగా వెలికి తీసి ఈ సంఘటనకు కారణమైన ఉగ్రవాదులను అత్యంత కిరాతకంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదానికి కులం మతం లేదని భారతీయులను చంపడమే లక్ష్యంగా వాళ్ళు వచ్చినట్టు కనిపిస్తుందని దేశంలోకి అడుగుపెట్టి అమాయకులను అత్యంత పాషవికంగా చంపిన ఉగ్రవాదాన్ని రూపుమాపాలని ఆయన కోరారు. భారత దేశంలో ఆర్మీ వెంట అన్ని వర్గాల ప్రజలు ఉన్నారని అందరూ ముక్తకంఠంతో ఉగ్రవాదాన్ని నశింపజేయడమే కోరుతున్నారని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ ఘటనలో గాయపడ్డ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

## విద్యార్థులు చక్కగా చదువుకోవాలి

### మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి



గండిపేట్(క్రైం మిర్రర్): విద్యార్థులు చక్కగా చదువుకోని ఉన్నత శిఖరాలకు చేరాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రగతి ప్రొగ్రెస్ కార్డులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ పాఠ్యశాల అనునిత్యం ప్రగతి పథంలో నడుస్తూ విద్యార్థులు ఉత్తమమైన ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉన్నతమైన చదువుల కోసం పేద విద్యార్థులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్, బుద్దోళ్ల శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రావణ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మంచినీటి సరఫరా చేయాలి

### మణికొండ బీఆర్ఎస్‌పార్టీ యువ నాయకుడు భానుచందర్



గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజల మంచినీటి కష్టాలను తీర్చేందుకు జలమండలి అధికారులు చొరవ చూపాలని మణికొండ బీఆర్ఎస్‌పార్టీ యువ నాయకుడు భానుచందర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ గత మార్చి నెలలో జలమండలి అధికారులకు కలిసి మణికొండ క్వార్టర్స్‌లో నాలుగు ఇంచిల పైపులైన్ స్థానంలో ఆరు ఇంచుల పైపులైన్ వేయాలని కోరామన్నారు. దీనికి స్పందన లేకపోవడంతో ఏప్రిల్‌లో మరోసారి మేనేజర్ రామకృష్ణను కలిసి విన్నవించామన్నారు. ఈ మేరకు మంగళవారం అధికారులు ఆరు ఇంచుల నీటిపైపులైన్ వేయడానికి అనుకూలంగా ఆంచనాలను పై అధికారులకు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో మోహనకృష్ణ, రాజు, దుర్గేష్, శ్రీనివాస్, రవి, రామ్ తదితరులున్నారు.

# కాశ్మీర్ నరమేథంపై సుప్రీం ఆగ్రహం

## ఉగ్రవాదుల పిరికి చర్య'గా పేర్కొన్న ధర్మాసనం

## మృతుల కుటుంబాలకు ఘనంగా నివాళి

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** పహల్గాం ఉగ్రదాడిని సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండించింది. పర్యాటకులపై జరిగిన దాడిని 'ఉగ్రవాదుల పిరికి చర్య'గా పేర్కొంది. దాడిలో క్రూరంగా, అకాలంగా హత్యకు గురైన వారికి కోర్టు నివాళులర్పించింది. కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించింది. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ బుధవారం ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. బాధితులకు, వారి కుటుంబాలకు సంఘీభావం తెలిపేందుకు కోర్టు కాంప్లెక్స్‌లో జడ్జీలు, న్యాయవాదులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ బుద్ధిహీనమైన హింసాత్మక చర్య అందరి మనస్సాక్షిని కదలించింది. ఉగ్రవాదపు క్రూరత్వం, అమానవీయతకు గుర్తుగా మిగిలిందని తీర్మానంలో పేర్కొంది. 'మృతిచెందిన వారి

ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటు-న్నాం. బాధితులు, కుటుంబాలకు దేశం అండగా నిలుస్తుంది. భారతదేశానికి మకుటాయ మానంగా నిలిచే కాశ్మీర్‌లోని సహజ సౌందర్యాన్ని ఆస్వాదిస్తున్న పర్యాటకులపై జరిగిన ఈ దాడి నిస్సందేహంగా మానవత్వ విలువలకు, జీవిత పవిత్రతకు అవమానకరం. దాడిని కోర్టు తీవ్రంగా ఖండిస్తుందని తీర్మానంలో పేర్కొంది. ఉగ్రదాడులకు గురయ్యే కొండ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలను సందర్శించే పర్యాటకుల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని, జమ్ముకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతాన్నిఆదేశించాలని కోరుతూ న్యాయవాది విశాల్ తివారీ సుప్రీంకోర్టులో పిల్‌ను దాఖలు చేశారు.

# కాశ్మీర్ నుంచి పర్యాటకులు తిరుగుప్రయాణం

- శ్రీనగర్ నుంచి ప్రత్యేకంగా విమానాల ఏర్పాటు
- 6 గంటల వ్యవధిలోనే 3,300 మంది వెనక్కి
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి



**శ్రీనగర్,(క్రైమ్ మిర్రర్):** ప్రశాంతత చోటుచేసుకున్న కాశ్మీర్‌లో మరోమారు పర్యాటకులు వీడుతున్నారు. ఎంతో ఆనందంగా గడుపుదామని వచ్చిన యాత్రికులు ఇక్కడి నుంచి స్వస్థలాలకు బయలుదేరరు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన భీకర ఉగ్రదాడి భయభ్రాంతులకు గురిచేసింది. ఈ ఘటన తో వణికిపోయిన పర్యాటకులు వీలైనంత త్వరగా ఆ ప్రాంతాన్ని వీడుతున్నారు. ఇప్పటికే వేల సంఖ్యలో ప్రజలు సొంత ప్రాంతాలకు తిరుగు ప్రయాణమయ్యారు. కేవలం 6 గంటల వ్యవధిలోనే 3,300 మంది శ్రీనగర్‌ను వీడినట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఉగ్రదాడి నేపథ్యంలో శ్రీనగర్ నుంచి పర్యటకుల సురక్షిత ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. విమానాశ్రయంలో రద్దీ దృష్ట్యా ప్రత్యేక సదుపాయాలు కల్పించాం. ఆహారం, నీరు అందించాం. బుధవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీనగర్ ఎయిర్‌పోర్టు నుంచి 20 విమానాలు వెళ్లాయి. 3,337 మంది పర్యటకులు ఈ ప్రాంతాన్ని వీడారని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ప్రయాణికుల సౌకర్యం కోసం అదనపు విమానాలు అందుబాటులో ఉంచాం. టికెట్ ధరలు పెంచొద్దని విమానయాన సంస్థలను ఆదేశించాం. ఇప్పటికే అన్ని ఎయిర్‌లైన్లు టికెట్ క్యాన్సిలేషన్, రీషెడ్యూల్ ఛార్జీలను రద్దు చేశాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో మనమంతా పర్యటకులకు అండగా నిలవాలని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మరోవైపు తాజా పరిణామాలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి స్పందించారు. కశ్మీర్ లోయ నుంచి అతిథులు వీడుతుంటే నా హృదయం ద్రవిస్తోందని అన్నారు. అయితే వారు ఎందుకు వెళ్లిపోవాలనుకుంటున్నారనేది నేను అర్థం చేసుకోగలను. పర్యాటకుల తిరుగు ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు-చేస్తున్నాం. కేంద్రం కల్పించిన అదనపు విమానాలతో పాటు-రోడ్డు మార్గంలోనూ ప్రయాణ సౌకర్యాలు కల్పించాం అని సీఎం వెల్లడించారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3గంటల సమయం సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యాటకులను చుట్టు-ముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు గాలింపు చేపట్టాయి. మృతుల కుటుంబాలకు జమ్మూకశ్మీర్ ప్రభుత్వం రూ. 10లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించింది. జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా మాట్లాడుతూ.. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. ఈ ఉగ్రవాద దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అత్యంత దారుణమైన ఈ దాడి వెనుక ఉన్న వారిని వదిలిపెట్టబోమని ప్రజలకు హామీ ఇస్తున్నాని స్పష్టం చేశారు. డీజీపీతోపాటు- భద్రతా అధికారులతో ఈ అంశంపై మాట్లాడానన్నారు. ఆర్మీ, జమ్మూ కాశ్మీర్ పోలీసు బృందాలు ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్నాయని వివరించారు.

తన మరో ఎక్స్ ఖాతా ద్వారా లెఫ్టినెంట్ జనరల్‌ఎల్జీ సిన్హా మాట్లాడుతూ.. ఉగ్రవాదులను తటస్థీకరించడానికి ఉగ్రవాద నిరోధక ఆపరేషన్ ప్రారంభించామన్నారు. యావత్ దేశమంతా కోపంగా ఉందని చెప్పారు. తమ దళాలు రక్తం కారుస్తున్నాయని చెప్పారు. పహల్గామ్ దాడికి పాల్పడిన వారు.. భారీ మూల్యం చెల్లించు కుంటారని తాను దేశానికి హామీ ఇస్తున్నానని పేర్కొన్నారు.

# లష్కరే తోయిబాకు కొత్త ముసుగు

## ద రెసిస్టెన్స్ ఫ్రంట్ ఏర్పాటు వెనక పాక్ హస్తం

## తాజా దాడితో మరోమారు టీఆర్ఎఫ్ దుశ్చర్య



**శ్రీనగర్,(క్రైమ్ మిర్రర్):** పహల్గాంలోని బైసరన్‌లో ఉగ్రదాడి చేసి పర్యాటకులను పొట్టనబెట్టుకున్న 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)' కొత్తగా ఏర్పాటైందే. కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత ఈ సంస్థ ఏర్పడింది. తొలుత ఆన్‌లైన్‌లో ఉగ్ర కార్యకలాపాలను నిర్వహించేది. ఆ తరువాత 6 నెలల్లోగా లష్కరే తోయిబా వంటి పలు ఉగ్ర సంస్థల సభ్యులను తీసుకుని భౌతిక గ్రూపుగా ఏర్పాటైంది. దీని వెనుక పాకిస్థాన్ హస్తం ఉంది. పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్‌ఐనే టీఆర్‌ఎఫ్‌ను సృష్టించిందని నిఘా వర్గాల సమాచారం. లష్కరే తోయిబా నుంచి ప్రపంచం దృష్టిని మళ్లించడానికి ఈ టీఆర్‌ఎఫ్‌ను ఏర్పాటు చేయించినట్లు చెబుతున్నారు. లష్కరే తోయిబా ఉగ్ర కార్యకలాపాల కారణంగా 2018లో నిషేధిత దేశాల జాబితాలో పాకిస్థాన్‌ను ఆర్థిక చర్యల టాస్క్‌ఫోర్స్ చేర్చింది. దీంతో పాక్ దిద్దుబాటు- చర్యల్లో భాగంగా టీఆర్‌ఎఫ్‌ను ఏర్పాటు చేయించిందన్న అనుమానాలు ఉన్నాయి. 2019లో ఏర్పాటైనప్పటి నుంచి టీఆర్‌ఎఫ్ దాడులకు దిగుతోంది. కశ్మీర్ ప్రాంతంలో ఉనికిని చాటుకోవాలని ప్రయత్నిస్తోంది. దీంతో 2023లో టీఆర్‌ఎఫ్‌ను ఉగ్రసంస్థల జాబితాలో భారత్ చేర్చింది. టీఆర్‌ఎఫ్‌ను సృష్టించింది షేక్ సజ్జాద్ గుల్ అలియాస్ షేక్ సజ్జాద్. అతడు కశ్మీరీ మిలిటెంటు-. శ్రీనగర్‌లో ప్రముఖ జర్నలిస్టు అయిన షుజాత్ బుఖారీ, అతడి భద్రతా సిబ్బంది ఇద్దరిని 2018 జూన్ 14వ తేదీన హతమార్చడానికి కుట్ర పన్నింది సజ్జాదే. ఉగ్ర కార్యకలాపాల కారణంగా ఉపా చట్టం కింద సజ్జాద్‌ను ఉగ్రవాదిగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గతంలో అతడు లష్కరే తయ్యిబా కమాండర్‌గా పని చేశాడు. టీఆర్‌ఎఫ్‌లో పనిచేసే వారిలో సాజిద్ జాట్, సలీం రెహ్మానీ ఉన్నారు. వీరిద్దరూ గతంలో లష్కరేలో పనిచేసిన వారే. అన్ని మతాలకు చెందిన వ్యక్తులను టీఆర్‌ఎఫ్ లక్ష్యంగా చేసుకుంటుంది. ఆ సంస్థ దాడులు చేసిన వారిలో కశ్మీరీ పండిట్లు, సిక్కులు, హిందువులు, ముస్లింలు ఉన్నారు. 2020 ఏప్రిల్ 1న నియంత్రణ రేఖ వెంబడి కుప్వారాలోని కేరన్ సెక్టార్‌లో నాలుగు రోజులపాటు- ఎదురు కాల్పులు జరిగినప్పుడు తొలిసారిగా టీఆర్‌ఎఫ్ పేరు వెలుగులోకి వచ్చింది. అక్టోబరు 30న దక్షిణ కశ్మీర్‌లోని కుల్గాంలో ముగ్గురు భాజపా కార్యకర్తలను టీఆర్‌ఎఫ్ ఉగ్రవాదులు హతమార్చారు. నవంబరు 26న శ్రీనగర్‌కు సమీపంలోని లాయేపోరా ప్రాంతంలో 2 రాష్ట్రీయ రైఫిల్స్‌పై దాడి చేసిన టీఆర్‌ఎఫ్ ఉగ్రవాదులు దానిని చిత్రీకరించారు. ఇద్దరు సైనికులకు కాల్చి చంపారు. 2023 ఫిబ్రవరి 26న పుల్వామాలో సంజయ్ శర్మ అనే కశ్మీరీ పండిట్‌ను టీఆర్‌ఎఫ్ ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారు. 2024 అక్టోబరు 20న గండేర్‌బల్‌లోని సోన్‌మార్గ్‌లో ఒక వైద్యుడు, ఆరుగురు వలస కార్మికులను ఉగ్రవాదులు హతమార్చారు. తమ గురించి చర్చించుకోవాలని, తాము బలంగా ఉన్నామని చెప్పుకోవడానికి ఈ ఉగ్రమూక పనిచేస్తోంది. తాజా మారణహోమం కూడా ఇందులో భాగమే.

# కాశ్మీర్ వివాదాన్ని అంతర్జాతీయం చేసే కుట్ర

## వాన్స్ పర్యటనలో ఉండగా ఉగ్రదాడి

## క్లింటన్ పర్యటన సమయంలోనూ ఇదే తరహా ఘటన



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** జమ్మూ కాశ్మీర్ వివాదాన్ని అంతర్జాతీయ స్థాయిలో తెలియజేసేందుకే విదేశీ అతిథుల భారత పర్యటనలో ఉండగానే ఉగ్రవాదులు దాడులు చేస్తున్నారనే అనుమానాలు బలపడుతున్నాయి. అయితే, ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో ఉండటం.. అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ భారత్‌లో పర్యటన కొనసాగుతున్న సమయంలో పహల్గాం దాడి జరగడం గమనార్హం.అయితే, ఇలాంటి ఘటన సుమారు పాతికేళ్ల క్రితం జరిగింది. అంటే, 20 మార్చి 2000వ సంవత్సరంలో అనంత్‌నాగ్ జిల్లాలో ఛత్తీసింగ్‌పొరలో ఉగ్రవాదులు సుమారు 36 మందిని చంపేశారు. నాడు సిక్కు కమ్యూనిటీలోని వారే ఉగ్రవాదులకు టార్గెట్ అయ్యారు. వాస్తవానికి అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ న్యూ ఢిల్లీ పర్యటనలో ఉండగా.. అప్పుడు జమ్మూకశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయాలనే లక్ష్యంతోనే పాకిస్థాన్ ఈ దాడికి పాల్పడినట్లు- అందరు భావించారు. కాగా, నాడు ఉగ్రమూకలు భారీ తుపాకులు, రెండు సైనిక వాహనాల్లో ఛత్తీసింగ్‌పొర గ్రామంలోకి చొరబడి.. ఇంటింటికీ తిరిగి తమను సైనిక సిబ్బందిగా చెప్పుకొని.. తనిఖీల నిమిత్తం పురుషులు అందరు బయటకు రావాలని ఆదేశాలు జారీ చేశారు.. ఆ తర్వాత వారందరినీ గురుద్వారా దగ్గర ఉంచి కాల్చి చంపేశారు. దీంతో భారత సైన్యమే ఆ పని చేసిందన్నట్లు- అక్కడిని వారిని ఈ ఉగ్రవాదులు నమ్మించేలా నినాదాలు కూడా చేశారు. కానీ, చివరికి దర్యాప్తు సంస్థలు పాక్ ఉగ్రవాదుల హస్తం ఉన్నట్లు తేల్చాయి. కాగా, ఇప్పుడు.. పహల్గాంలో ఉగ్ర దాడికి.. గతంలో జరిగిన ఛత్తీసింగ్‌పొర నరమేధానికి చాలా దగ్గరి సంబంధాలు ఉన్నట్లు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం భారత్‌లో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటు-ంబంతో కలిసి పర్యటిస్తున్నారు. మరోవైపు భారత ప్రధాని మోడీ సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఇదే సరైన సమయంగా భావించిన ఉగ్రవాదులు ఇండియన్ ఆర్మీ దుస్తుల్లో వెళ్లి పహల్గామ్‌కు వచ్చిన పర్యటకుల మతంతో పాటు ఐడీలను పరిశీలించి మరీ దాడి చేశారు. హిందువులనే టార్గెట్ గా చేసుకుని చంపేయడం గమనార్హం.

# కాశ్మీర్ నరమేథంతో సరిహద్దుల్లో పాక్ దళాలు

## భారీగా యుద్ధవిమానాల తరలింపు

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** జమ్ముకాశ్మీర్ లో ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడితో మాకు సంబంధం లేదని ప్రకటించింది. ఈ మేరకు పాక్ రక్షణశాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ ప్రకటన విడుదల చేశారు. ఉగ్రదాడిలో ప్రాణనష్టం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. మరోవైపు, ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ అప్రమత్తమై సరిహద్దులకు యుద్ధ విమానాలను తరలిస్తోంది. సరిహద్దుల వెంట భారీగా సైన్యాన్ని మోహరిస్తున్న పాక్.. కాశ్మీర్ సరిహద్దుకు యుద్ధ విమానాలు తరలిస్తున్నట్లు సమాచారం. కాగా, ఈ ఉగ్రదాడిని ప్రపంచ దేశాలు ఖండించాయి. భారత్ కు తమ మద్దతును ప్రకటించాయి. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. మోడీకి ఫోన్ చేసి పరిస్థితులపై ఆరా తీశారు. ఈ క్రమంలో ఎల్‌ఓసీ సమీపంలో ఉన్న అన్ని ఉగ్రవాద శిక్షణా కేంద్రాలను ఖాళీ చేయాలని పాకిస్తాన్ ఆర్మీ సీనియర్ అధికారులు వెంటనే సూచనలు ఇచ్చారని సమాచారం. గత రాత్రి ఆలస్యంగా.. ఉగ్రవాదులను సమీపంలోని గ్రామాలకు తరలించమని ఆదేశాలు జారీ అయ్యాయని తెలుస్తోంది. భారత్ ప్రతీకారం తీర్చుకునే అవకాశం ఉన్నందున.. అంటే సర్జికల్ స్ట్రయిక్స్ లేదా వైమానిక దాడి వంటి చర్యలు తీసుకుంటారనే భయంతో పాక్ ఈ చర్యలకు పునుకొంది. ఉగ్రవాద దాడులపై ప్రతిస్పందించడంలో భారతదేశం ఆలస్యం చేయదని గత చరిత్ర చూస్తే ఇట్టే అర్థమవుతోందనే అభిప్రాయం పాక్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# మాజీ ఎంపీపీ పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న మాజీ ఓకే ఒక వ్యక్తి

## శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆటోనగర్ తదితర ఏరియాలో హౌస్ నెంబర్ పేరుతోi.j

అందిన కడిగి దండుకున్న ప్రతినిధి: క్రైమ్ మిర్రర శంషాబాద్: మాజీ ఎంపీపీ పేరుతో అడ్డగోలుగా వసూళ్లకు పాల్పడగతంలో ఆయన ఒక కీలక ప్రచారం చెందినది సదరు మాజీ ప్రజాప్రతినిధి కావడంతో అధికారులు అడ్డగోలుగా నిబంధనలు విరుద్ధంగా. మాజీ ఎంపీపీ పేరుతో అక్రమ వసులకు పాల్పడుతున్న మాజీ ఎంపీపీ పేరుతో ముఖ్యంగా శంషాబాద్ గ్రామీణ పరిధిలోని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సమాచారం.

# కార్మికులకు ఇబ్బంది చేసే వ్యక్తులపై చర్యలు తప్పవు..

## ఎఐటిసి రాష్ట్ర కార్యదర్శి నరసింహ.

క్రైమ్ మిర్రర్ శంషాబాద్: కార్మికులను ఇబ్బందులు కూరిచేస్తే తగిన చర్యలు తప్పవని ఏఐటిసి రాష్ట్ర కార్యదర్శి నరసింహ అన్నారు. బుధవారం ఏటిసి రాష్ట్ర ముగింపు ఆయన మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం జరుగుతుందని రాష్ట్ర మహాసభలకు విచ్చేసిన ఆతిథ్యము కల్పించిన శంషాబాద్ కు సంబంధించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నిజాయితీగా ఉంటుందని ముఖ్యంగా ప్రైవేట్ వ్యక్తులపై ఉండే అజమాష్లపై త్వరలో కార్యాచరణ చేపడుతుంది తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు పర్వతాలు ఇతరులు పాల్గొన్నారు

**కార్మికులకు ఇబ్బంది చేసే వ్యక్తులపై చర్యలు తప్పవు.. ఎఐటిసి రాష్ట్ర కార్యదర్శి నరసింహ.**

**క్రైమ్ మిర్రర్ శంషాబాద్:** కార్మికులను ఇబ్బందులు కూరిచేస్తే తగిన చర్యలు తప్పవని ఏఐటిసి రాష్ట్ర కార్యదర్శి నరసింహ అన్నారు. బుధవారం ఏటిసి రాష్ట్ర ముగింపు ఆయన మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం జరుగుతుందని రాష్ట్ర మహాసభలకు విచ్చేసిన ఆతిథ్యము కల్పించిన శంషాబాద్ కు సంబంధించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నిజాయితీగా ఉంటుందని ముఖ్యంగా ప్రైవేట్ వ్యక్తులపై ఉండే అజమాష్లపై త్వరలో కార్యాచరణ చేపడుతుంది తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు పర్వతాలు ఇతరులు పాల్గొన్నారు

# ఉగ్రదాడిలో వైమానిక దళ సభ్యుడు మృతి

## తేజ్ హైల్యాంగ్‌గా గుర్తింపు.. అరుచాల్ సిఎం పెమా ఖండూ సంతాపం

**శ్రీనగర్,(క్రైమ్ మిర్రర్):** పహల్గామ్ దాడిలో మరో భారత వైమానిక దళ సభ్యుడు కార్పోరల్ తేజ్ హైల్యాంగ్ (30) చనిపోయాడు. సెలవుల్లో భార్యతో కలిసి కాశ్మీర్‌లోని పహల్గామ్ వెళ్లాడు. మంగళవారం మధ్యాహ్న సమయంలో భార్యతో కలిసి విహరిస్తుండగా ఒక్కసారిగా ఉగ్రవాదులు తెగబడ్డారు. ఈ దాడిలో అరుణాచల్ ప్రదేశ్‌లోని జిరోల్‌లోని తాజాంగ్ గ్రామానికి తేజ్ హైల్యాంగ్ ప్రాణాలు వదిలారు. ప్రస్తుతం ఆయన శ్రీనగర్‌లోని భారత వైమానిక దళ స్థావరంలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. తేజ్ హైల్యాంగ్ మృతి పట్ల అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండు సంతాపం తెలిపారు. తేజ్ హైల్యాంగ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్లు- చెప్పారు. భార్యతో ఉండగా ఉగ్రవాదులు ప్రాణాలు తీయడం విచారకరమన్నారు. దేశం కోసం ధైర్యంగా, గౌరవంగా సేవ చేశారని గుర్తుచేశారు. ఈ మరణవార్త కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. దు:ఖ సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని.. ఓదార్పు ఇవ్వాలని కోరారు.పహల్గామ్ ఉగ్రవాద దాడిలో దాదాపు 8-10 మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లు- సమాచారం. 5-7 మంది ఉగ్రవాదులు పాకిస్తాన్‌కు చెందినవారని అనుమానిస్తున్నట్లు తెలుస్తోంది. దాడి చేసింది తామేనని ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీ-ఆర్ఎఫ్) ప్రకటించింది. ఈ ఉగ్రవాదులంతా కేవలం పురుషులను మాత్రమే టార్గెట్ చేసుకున్నారు. మహిళలు, పిల్లల్ని ఏమి చేయలేదు. వారి జోలికి కూడా రాలేదు. ఒకవేళ అడ్డొచ్చినా.. ఏమీ చేయలేదు. ఇక ముస్లిమా కాదా అని వివరాలు అడిగి తెలుసుకున్నాకే కాల్చారు. ఐడీ కార్డులో పేరు చూసి మరీ కాల్చేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన కాల్పుల్లో ఇద్దరు విదేశీయులు సహా 28 మంది మరణించారు.


క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 గురువారం 24-4-2025


# భాజపా ఆధ్వర్యంలో కాశ్మీర్ లో దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల నిరసన ర్యాలీ

## భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: కాశ్మీర్ లో పహల్గాం లో ప్రత్యేకంగా హిందు పర్యాటకులపై దాడిని ఖండిస్తూ చౌటుప్పల్ భారతీయ జనతా పార్టీ మున్సిపల్, మండల శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించి, పాకిస్తాన్ జెండాని దహనం చేశారు. పాకిస్తాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలిచిన ఏ ఒక్కరిని, ఏ ఒక్క దేశాన్ని వదిలిపెట్టొద్దని నరేంద్ర మోడీ ని కోరారు. ఈ దేశంలో ఉన్న పాకిస్తాన్ ప్రేమికులు ఈ దేశాన్ని వదిలి వెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో ఉంటూ అన్ని అనుభవిస్తూ వివిధ పార్టీలో ఉన్న సంకరజాతి నాయకులు దేశాన్ని వ్యతిరేకించే నాయకులు తక్షణమే ఈ దేశం వదిలిపెట్టాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటన జరిగినప్పుడు కూడా కుటుంబాలకు గాని, దేశానికి గాని సానుభూతులు భద్రతా విషయంలో మద్దతు తెలిపే విషయం వదిలిపెట్టి వైఫల్యాలను ఎండగడుతూ పాకిస్తాన్ కి మద్దతుగా హిందూ వ్యతిరేకులుగా ఈ దేశంలో ఉన్న మైనార్టీల ఓట్ల కోసం తప్పులు వెతికే వ్యక్తులు సంకరజాతి నాయకులు పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. ప్రతిపక్ష నాయకుడు విదేశాలలో ఉన్నప్పుడు ప్రతిసారి ఇలాంటి విపత్కర పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. వివిధ పార్టీలు మైనార్టీ ఓట్ల కోసం తప్పా మైనార్టీ పేద కుటుంబాల గురించి ఏనాడు ఆలోచించలేదన్నారు. నేడు ముస్లిం మైనార్టీ లోని అత్యధిక పేద కుటుంబాల ఉద్దేశించి తీసుకునే నిర్ణయాలు, సవరణ బిల్లును జీర్ణించుకోలేని వివిధ పార్టీల నాయకులు ఒక్కటై హైదరాబాదులోని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం కు మద్దతుగా పిలవడం సిగ్గుచేటు అన్నారు. హిందువుల మనోధైర్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న తీరును భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు భారతీయులకు భారతదేశంలో ఉన్న అన్ని మతాల వారికి ముఖ్యంగా హిందువులకు మద్దతుగా నిలవని పార్టీల నాయకులని స్థానికంగా ఉన్న వివిధ పార్టీల కార్యకర్తలు వాళ్ళ నాయకులను నిలదీయాలన్నారు. మన కుటుంబం వరకు, మన వరకు వస్తేనే ప్రమాదం కాదని, ఇప్పటికే ఆరు రాష్ట్రాలు కాంగ్రెస్ పుణ్యమా అని దుర్భర పరిస్థితి ఎదుర్కొంటున్నయన్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో 20 సంవత్సరాల్లో మన పరిస్థితి ఏందో అర్థం చేసుకోవాలి అని అన్నారు. మేలుకో భారతీయుడా, హిందువుడా ఇకనైనా మేలుకో జాగృతం అవుదాం జాతి నిర్మాణాన్ని ఏకం చేద్దాం అని పిలుపునిచ్చారు. కాశ్మీర్లో ఉగ్రవాదులు దాడిలో మరణించిన హిందూ బంధువులకు నివాళులర్పిస్తూ పాకిస్తాన్ ఉగ్రవాద ప్రేరేపిత లష్కరే తోయిబా సంస్థ ను పురమిట్టించాలని భగవంతుని వేడుకుంటూ పాకిస్తాన్ జాతీయ పతాకాన్ని దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, రమణగోని శంకర్, కడారి కల్పన యాదవ్, కైరంకొండ అశోక్ నేత, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, బాతరాజు సత్యం, వెంకటేశం గౌడ్, ఊడుగు యాదయ్య గౌడ్, ఆలే చిరంజీవి, ఉబ్బు బుచ్చయ్య, తడక సురేఖ, కట్ట కృష్ణ, కడారి ఐలయ్య యాదవ్, ఊడుగు విజయలక్ష్మి, షాగ చంద్రశేఖర్ రెడ్డి, దిండు భాస్కర్, ఫకీర్ శ్రీనివాస్ రెడ్డి, కాసుల వెంకటేశం, చికూరి వెంకటేశం, ఉప్మాగుల నాగరాజు, సప్పిడి లింగారెడ్డి, పర్ణ శ్రీనివాస్ రెడ్డి, అమృతం దశరథ, పోలోజు భాస్కర్ చారి, బుడ్డ సురేష్, కడవేరి పాండు, ఇదుదల ఐలయ్య, ఓరగంటి భాను, వంగాల రమాకాంత్, కానుగు శేఖర్, కానుగు కొండల్, ఇటుకల దామోదర్ రెడ్డి, గోపనగోని లింగస్వామి, బోల్లమౌని శ్రీశైలం, చీకూరి సాయిరాం, గట్టు మొగులయ్య, చెరుకు సాయి, చిలువేరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.






# మద్యం తాగి వాహనం నడిపేతే జరిమానా తో పాటు జైలు శిక్ష తప్పదు

## కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్

కోదాడ ఏప్రిల్ 23 ( క్రైమ్ మిర్రర్): మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా తో పాటు జైలు శిక్ష తప్పదు అని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు..ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ ఇద్దరు పట్టుబడినట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు. పట్టుబడిన వారిని బుధవారం కోర్టులో హాజరు పరచగా ఒకరికి ఒక్క రోజు జైలు శిక్ష రూ.2000 జరిమానా, అదేవిధంగా మద్యం సేవించిన ఒక్కరికి రూ.2000/- జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తెలిపారు....మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# నిరపరాధులపై కాల్పులు

## ఉగ్రవాదులను తుదముట్టించాలి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్ :(క్రైమ్ మిర్రర్): జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో బైసరన్ మైదాన ప్రాంతంలో మంగళవారం చోటు చేసుకున్న ఉగ్రవాదుల దాడిపై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన ఘటన దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. శాంతియుతంగా పర్యటనకు వచ్చిన అమాయక పౌరుల ప్రాణాలను భయంకరంగా పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను తక్షణమే గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఆయన స్పందిస్తూ ఇలాంటి దారుణమైన చర్యలు మానవతను అవమానించేలా ఉన్నాయి. ఉగ్రవాదులను నిలువరించేందుకు భారత సైన్యం తక్షణమే స్పందించి, వారిని సమూలంగా నిర్మూలించాలి. దేశ భద్రతను ప్రమాదంలోకి నెట్టే ఈ తరహా శత్రువులకు కొరవడకుండా తగిన బుద్ధి చెప్పాలి అని పేర్కొన్నారు. భారత భూభాగంలో ఈ తరహా ఉగ్రవాద కార్యకలాపాలను సహించలేమని స్పష్టం చేసిన ప్రకాష్ గౌడ్, కేంద్ర ప్రభుత్వం ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాదుల చోరపాటుకు ఎట్టిపరిస్థితుల్లోనూ బలికాకూడదని, దేశ ప్రజల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేయాలని సూచించారు. ఇదిలా ఉంటే, ఈ దాడిలో మృతిచెందిన అమాయక పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆయన భగవంతునిని ప్రార్థించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు......

## చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ రమేష్ బాబు



సంస్థాన్ నారాయణపూర్,ఏప్రిల్ 23(క్రైమ్ మిర్రర్): చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతనంగా ఎన్నికైన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ను తంగడిపల్లి అయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించిన సంస్థాన్ నారాయణపూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్.



# నేలపట్ల లో విద్యా వాలంటీర్ కు గౌరవ వేతనం అందజేత

## మాజీ ఎంపీటీసీ తడక పారిజాత మోహన్

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సంవత్సర కాలం పాటు పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో పాఠశాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యా వాలంటీర్ ని నేలపట్ల మాజీ ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ లు నియమించడం జరిగింది. అందులో భాగంగానే ఈరోజు విద్యా వాలంటీర్ కు గౌరవ వేతనం కింద 30 వేల రూపాయలు మాజీ ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ వెంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు తడక మోహన్, మాజీ ఉపసర్పంచ్ పాలమాకుల యాదయ్య, పాఠశాల ఉపాధ్యాయురాలు, గ్రామస్తులు బుట్టి కృష్ణ, యనమల సంజీవ, గుర్రం ప్రమోద్ కుమార్, తడక కోటేశ్వర్, పబ్బతి పుల్లయ్య, తడక వెంకటేశం, గంగాదేవి రామచంద్రం, మేడి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన మైలర్ దేవ్ పల్లి కాంగ్రెస్ నాయకుడు కళ్లెం లక్ష్మ రెడ్డి



గండిపేట్ :( క్రైమ్ మిర్రర్): జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని మైలర్ దేవ్ పల్లి డివిజన్ కాంగ్రెస్ నాయకుడు కళ్లెం లక్ష్మ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భద్రతకు విఘాతం కలిగించే ఇటువంటి క్రూర దాడులు ఎంతగానో ఖండించదగినవే. దేశ మరియు శాంతికి ఇది ఒక పెద్ద అవమానం. అమాయక ప్రజలపై జరుగుతున్న ఈ రక్తపాతం దేశ ప్రజల మనసును కలచివేస్తోంది. ఉగ్రవాదాన్ని మూలంగా నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. అలాగే బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ వారికి తగిన న్యాయం జరిగేలా చూడాలని కోరారు. దేశ భద్రతకు తమ పార్టీ ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తుందని తెలిపారు......

# ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవాలి -కాంగ్రెస్ నేత

## కోట పవన్ కుమార్ నేత డిమాండ్



గండిపేట్ : (క్రైమ్ మిర్రర్)లా: జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన అమానుష ఉగ్రవాద దాడిని మైలర్ దేవ్ పల్లి డివిజన్ కాంగ్రెస్ నేత కోట పవన్ కుమార్ నేత తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోవడం గుండెను కలిచివేస్తున్నదని ఆయన అన్నారు. ఉగ్రవాద చర్యలు దేశ సమైక్యతను, భద్రతను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్నాయని, ఇది తీవ్రంగా ఆందోళన కలిగించే విషయం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత్వానికి విరుద్ధమైన ఇటువంటి దాడులు ఖండనీయమైనవే. కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా స్పందించి ఉగ్రవాద మూలాలను నిర్మూలించే చర్యలు తీసుకోవాలి. అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోకుండా, వారి కుటుంబాలకు న్యాయం జరగాలని, దేశ ప్రజల భద్రతకు ప్రధానం ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాము. అంతేగాక, తక్షణ భద్రతా చర్యలు తీసుకుని ప్రజల్లో భరోసా కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం స్పందించాలని కోట పవన్ కుమార్ నేత కోరారు.

# సన్న రకం వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

## సన్న రకం వరి ధాన్యానికి బోనస్ ఉందన్న నిర్లక్ష్యమా..!

### సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి



క్రైమ్ మిర్రర్, నాంపల్లి: సి పి ఐ (ఎం) నాంపల్లి మండల బృందం బుధవారం నాంపల్లి మండల ఫెడ్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ఆధ్వర్యంలో మండలం పరిధిలోని చిట్టెంపాడు గ్రామ శివారులో ఉన్న సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలోని వరిధాన్యంను సి పి ఐ బృందం పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ ఇప్పటివరకు సన్న రకం వరి ధాన్యం మ్యాచర్ వచ్చినా కూడా ఒక్క బస్తా కూడా కాంటకు వేయకపోవడం బాధ కరమని ఆయన అన్నారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకుల్ని వివరాలు అడగగా పీఏ పల్లి మండలం శ్రీ చెన్నకేశవ సరస్వతి ఫార్బైల్డ్ రైస్ ఇండస్ట్రీస్ సంబంధించిన రైస్ మిల్ ట్యాగ్ అయింది అని చెబుతున్నారు. రైస్ మిల్లర్స్ ఓనర్లతో మాట్లాడితే ధాన్యాన్ని తీసుకురావద్దని చెబుతున్నారని అంటున్నారు. జిల్లా అధికార యంత్రాంగం రైస్ మిల్లర్లతో మాట్లాడి సమస్యని పరిష్కరించాలి అని అన్నారు 16 రోజులు కావస్తున్న ధాన్యం ఒక్క బస్తా కూడా ఎత్తక పోవడం రైతులు ఆందోళన చెందుతున్నారు అని మండిపడ్డారు. ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంటను తెచ్చి ఎర్రటి ఎండలో దాన్యాన్ని ఆరబెట్టిన మ్యాచింగ్ వచ్చిన తీసుకొని స్థితి ఉందని చెందుతున్నారు, వర్షాలు గాలి దుమారాలు వచ్చే ప్రమాదం ఉంది అని రైతులు ఆందోళన చెందుతున్నారు, దొడ్డు వడ్లను తరలిస్తున్నారు తప్ప సన్నాలను ఎందుకు తరలించడం లేదని ఆయన అన్నారు బోనస్ ఇస్తున్నామన్న పేరుతో ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తక్షణమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. అధికారులు పర్యవేక్షణ చేసి మండల తాసిల్దార్ తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని మండల అధికారులను కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో రైతులు వట్టికోటి కొండయ్య. ఏకుల ముత్యాలు, జక్కుల జంగమ్మ. నాయిని శేఖర్ రెడ్డి. బోడ నరసింహా, నారపాక నరసింహా. బూడిద వెంకటయ్య. బుషిపాక నరసింహా. ఏదుల్ల పార్వతమ్మ, తదితర రైతులు ఉన్నారు.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.